


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 4 ఆగస్టు 2025 14 పేజీలు






# "అమ్మ" పిలుపు కోసం ఆశ

- పిల్లల కోసం లక్షలు ఖర్చు చేసేందుకైనా వెనుకాడని పట్టుదల

- ఇదే అదనుగా నిలువు దోపిడీ చేస్తున్న టెస్ట్ ట్యూబ్‌బేబీ సెంటర్‌లు

**సూర్య జగిత్యాల**

అమ్మ అనే పిలుపు కోసం ఆశ, ఆత్రుత దాని కోసం ఎంతైనా ఖర్చు పెడతాము అనే పిల్లలు లేని దంపతుల ఒక మొండి పట్టుదల... వెరసి ఇవే సంతాన సాఫల్య కేంద్రాల నిర్వాహకులకు బంగారు బాతులాగా మారాయి. పిల్లల కోసం ఎదురుచూస్తున్న దంపతులను తమ ఆసుపత్రిలో చికిత్స పొందితే అద్భుతమైన పండంటి బాబులకు జన్మనిస్తారంటూ అదరగొట్టే, ఆశ పెట్టే భారీ భారీ హోర్డింగుల తో బాధిత దంపతులను తమ సంతాన సాఫల్య కేంద్రాలకు దారి మళ్లిస్తున్నాయి. 2లో



ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత

# నూతన రేషన్ కార్డులు మంజూరు

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.
- బనకచర్ల ప్రాజెక్టును అన్ని దశలలో అన్ని దశలలో అడ్డుకుంటాం
- ధర్మపురి నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల మంజూరు
- నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రులు



**సూర్య ధర్మారం**

ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం ధర్మారం (మిగతా 2లో)



# వృద్ధుడి దారుణ హత్య...

## - భూ తగాదాలే కారణమా..?

**సూర్య మల్లాపూర్**





జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన సకినపెల్లి ఖాసీం (60) శనివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. మృతుడు ఖాసీంకు ఇద్దరు కుమారులు కాగా శనివారం రాత్రి సమయంలో పెద్ద కొడుకు లక్ష్మీ నారాయణ ఇంటి వద్ద భోజనం చేసి చిన్న కొడుకు ఇంటికి వెళుతుండగా మార్గ మధ్యలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసారు. కాసీం అక్కడికక్కడే మృతి చెందాడు సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. తన తండ్రి హత్యకు భూ తగాదాలే కారణమని గతకొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయని పాత కక్ష్యలో తోనె హత్య చేసారని పెద్ద కొడుకు లక్ష్మీ నారాయణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలిసులు తెలిపారు.

## నెలకు ఆరు కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి ఉత్తమ్ 8లో
- పాల్గొన్న మంత్రులు తుమ్మల,పొన్నం

**సూర్య రామడుగు**

# “ అమ్మ ” పిలుపు కోసం ఆశ

**సూర్య జగిత్యాల**

ఒకసారి బాధితులు ఆయా కేంద్రాలకు వెళ్తే సంతాన సాఫల్యం దేవుడిరుగు బాధితులు చికిత్స పేరుతో ఆర్థికంగా లూటీ చేస్తు పలు ఆసుపత్రుల నిర్వాహకులు లక్షలు దండుకుంటున్నారనీ బాధితులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ నిబంధనల మేరకు అన్ని సంతాన సాఫల్య కేంద్రాల్లో సంతానలేమి ఉన్న దంపతులకు చికిత్స జరిపే విధానం, చికిత్సకు తీసుకునే ఫీజు వివరాలను ఆసుపత్రిలో బోర్డుపై ప్రదర్శించాల్సి ఉంటుంది. కానీ అనేక ఆసుపత్రులు కొద్దిమంది అధికారుల సహకారంతో అటువంటివి ఏమి పట్టించు కోకుండా తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. తమ వద్ద విదేశాలనుంచి తెప్పించిన సాంకేతిక పరిజ్ఞానంతో బాధిత దంపతులు ఇరువురికి చికిత్సలు నిర్వహించి మీ కల నెరవేరుస్తామంటూ కొన్ని ఆసుపత్రులు మోసాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. అడిగినంత ఫీజులు ఇవ్వకుండా ఎవరైనా వెనుకడుగు వేస్తే వారికి లేనిపోని భయాలు చెప్పి వారిని మానసికంగా కృంగదీస్తూ వారు తమ ఆసుపత్రిలోనే చికిత్సకు వచ్చేలా కొంతమంది డాక్టర్లు ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ట్రీట్మెంట్ కు వచ్చే వారి వివరాలు రాష్ట్ర ప్రభుత్వం వైద్యశాఖ పి సి పి ఎన్ డి టి పోర్టల్ కి లాగిన్ చేయాలి. కానీ కొన్ని ఆసుపత్రులే పేషంట్ల దాటాను అప్లోడ్ చేస్తున్నాయి. ప్రతి సంతాన సాఫల్య ఆసుపత్రులు సాధరణ మెటర్నటి ఆసుపత్రులు కావడం వల్ల ఎవరు సహజంగా గైనకాలజిస్ట్ ని సేవలకు వినియోగించు కుంటున్నరో ఎవరు ఐవిఎఫ్ చికిత్సలు పొందుతున్నారో అధికారులు గుర్తించడం అవకాశం లేకపోవడం వల్ల అంతర్గతంగా జరిగే పరిస్థితులను సొమ్ము చేసుకుంటూ వైద్యశాఖ పోర్టల్ లో బాధితుల దాటాను పొందుపరచకుండా తప్పించుకుంటున్నారు. టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ల నిర్వహణ కు ఒకసారి ఐ వి ఎఫ్ కేంద్రం లైసెన్స్ పొందిన తర్వాత ఐదు సంవత్సరాలకు ఒకసారి వీటి రెన్యువల్ జరుగు తుంది. అయితే వీటిపై జిల్లా స్థాయి అధికారులు ఎవరు ఇటువంటి తనిఖీలు చేయకపోవడంతో ఈ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి తమ ఇష్టారాజ్యంగా దోపిడీకి పాల్పడుతున్నాయి. ఈమధ్య హైదరాబాదులో ఓ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ అక్రమంగా సరోగసి విధానంలో తన కార్యకలాపాలు కొనసాగిస్తూ అక్రమాలకు పాల్పడడంతో ఇటీవలే దానిపై అధికారులు చర్య తీసుకొని ఆ వైద్యురాలిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ సంతాన సాఫల్య కేంద్రాల పై రాష్ట్రస్థాయి అధికారులు మాత్రమే తనిఖీకి వస్తారని తమకు ఎటువంటి సంబంధం లేదంటూ ఆయా జిల్లా స్థాయి అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో ఈ కేంద్రాల నిర్వాహకులు తమకు అడ్డు లేదనే ధోరణితో ప్రవర్తిస్తున్నారు. 15 సంవత్సరాల క్రితం ఓ ఆసుపత్రి లో సంతాన సాఫల్యం కోసం వచ్చిన బాధితులి ని డబ్బుతో పాటు లైంగికంగా వేధించారని ఆరోపణలు రాగా ఆసుపత్రిని అప్పట్లోనే మూసివేశారు. పిల్లల కోసం తల్లడిల్లుతున్న దంపతుల కోసం చికిత్స ప్రారంభమైన తర్వాత వైద్యులు హార్మోన్ల సమతుల్యత కోసం పరీక్షలు , అండాల సేకరణ అంటూ ఇలా రకర కాల చిత్రవిచిత్రమైన పరీక్షలు చేస్తూ ఇతర సెంటి మెంట్ మాటలతో నమ్మిస్తూ ప్రజలను ఆసుపత్రుల చుట్టూ తిప్పుతూ కాలం వెళ్లదీస్తూ లక్షల రూపాయలు ఖర్చు చేపిస్తున్నారని ఆరోప ణలు ఉన్నాయి. చికిత్స పేరుతో రకరకాల మందు లను బాధితులు వాడేలా



ఒత్తిడి తేవడ౦తో అనేకమంది ఇతర శారీరక సమస్యల బారి న పడుతున్నారు. కాలక్రమంలో వారి ఆరోగ్యం కుదుటపడి సహజంగానే గర్భం దాలిస్తే అది తమ ప్రయో గాల ఫలితం అంటూ తమకు ఇంత ఫీజు చెల్లించాల్సిందే అంటూ నిర్దాక్షిణ్యంగా దోచు కుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో జరిగి నట్లుగా ఎటువంటి అక్రమ కలాపాలకు అవకాశం లేకుండా, జరగకుండా రాష్ట్ర వైద్య శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలు మోసాలకు గురవకుండా చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

### సంతాన సాఫల్య కేంద్రాలపై తమ నియంత్రణ ఉండదు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్**



జగిత్యాల జిల్లాలో నాలుగు సంతాన సాఫల్య కేంద్రాలు ఉండగా, వాటిలో రెండు లెవెల్ వన్ కాగా మరో రెండు లెవెల్ టూ గ్రేడ్ లో ప్రజలకు తమ సేవలు అందిస్తున్నాయి. వాటి అనుమతులు, తనిఖీలు అన్ని రాష్ట్రస్థాయి లోనే జరుగుతాయి. తమకు ఎటువంటి ఫిర్యాదులు ఇప్పటివరకు అందలేదు. ఒకవేళ అందితే వాటిపై చర్యల కోసం పై అధికారులకు సిఫారసు చేస్తాం.

### ఆ కేంద్రాలు దోపిడీలకు నిలయాలు

**- మహిళా సంఘం నాయకురాలు కొక్కుల శాంతక్క..**



పిల్లల మీద ప్రేమతో ఎంతైనా డబ్బు ఖర్చు చేసి చికిత్స తీసుకోవాలనే దంపతుల కోరిక నేడు ఆసుపత్రుల, డాక్టర్ల కు వరంగా మారాయి. అటువంటి చికిత్స విధానాలతో 100% ఫలితాలు ఎవ్వరు కూడా ఇవ్వరు. బాధితుల మానసిక పరిస్థితులను గమనిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కొద్ది మంది వైద్యులు చికిత్స పేరుతో లక్షల రూపాయలు దండుకోవడం దారుణం. అటువంటి వారిని గుర్తించి వారి ఆసుపత్రులను మూసివేయాలి.

# ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరు

**(మొదటి పేజీ తరువాయి)**

మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి 45 కోట్ల 15 లక్షలతో నిర్మించే ఐటిఐ భవనం పనులకు శంకుస్థాపన చేసి 1092 పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ సమర్ధతకు మారుపేరైన తుమ్మల నాగేశ్వరరావు గారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా రావడం అదృష్టమని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మంత్రి కృషి చేశారని అన్నారు. ధర్మపురి నియోజకవర్గానికి తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. 1984 లో ఎన్ ఎస్ యు ఐ నాయకునిగా 40 సంవత్సరాలపాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని పార్టీ కార్యకర్త నుంచి రాష్ట్ర క్యాబినెట్ మంత్రి స్థాయికి ఎదిగారని అన్నారు. నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నేడు లక్ష్మణ్ కుమార్ ఉన్నారని ఆయన కోరిన ప్రతి అంశం పూర్తి చేస్తామని అన్నారు. ధర్మపురి నియోజకవర్గ సమీపంలో గోదావరి నది పారుతున్న ఇక్కడ ప్రాజెక్టు కట్టలేదని అన్నారు. శ్రీ లక్ష్మీనరసింహ పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల రూపాయలను మంజూరు చేశామని అన్నారు. బొమ్మ రెడ్డి పల్లి గ్రామం దగ్గర మైనర్ కాల్వ పెండింగ్ పనుల పూర్తికి ఐదు కోట్ల రూపాయలు. ఎస్సారెస్పీ స్టేజి 1 మేడారం లింకు కెనాల్ పూర్తి చేసేందుకు 3 కోట్ల26 లక్షలు యశ్వంతరావు పేట చెరువు పూడికతీత పనులకు అవసరమైన నిధులు ధర్మారంలో ఉన్న 6 లిఫ్ట్ నిర్వహణ మరమత్ పనులకు 82 లక్షలు అక్క పెల్లి లిఫ్ట్ పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని గోదావరి వాటర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి డబ్ల్యూ సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకుంటామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ అభ్యంతరాల మేరకు ఆ ప్రతిపాదనలను తిరస్కరించడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో గోదావరి జిల్లాల ట్రిబ్యునల్ ఏపీ పునర్విభజన చట్టంకు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఆ రాష్ట్రం చూస్తుందని దీనిని అన్ని వేదికలలో న్యాయపరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై సుప్రీంకోర్టు జస్టిస్ గోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడదామని తెలిపారు. 3 బ్యారేజీను ఫౌండేషన్ బలహీనంగా ఉందని అక్కడ నీరు నిలువ చేస్తే 44 ఊర్లు భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్ డి ఎస్ ఏ రిపోర్ట్ అందించ అందించిందని అన్నారు. 3 మూడు బ్యారేజీలు



మరమ్మత్తు కు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం10 వేలకోట్లు ఖర్చుపెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దొడ్డు బియ్యం సరఫరా చేసిందని ఆ బియ్యం 80% శాతం అక్రమాలకు ఉపయోగపడిందని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడ లేని విధంగా మూడు కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్లు ఖర్చు చేసి నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8, లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా జారీ చేశామని ప్రస్తుతం 98 లక్షల 58 వేల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో అదనంగా 9600 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి అదనంగా 19 480 మంది పేదలకు రేషన్ అందిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడ కూడా 84% జనాభాకు ఉచితంగా సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పార్టీ కార్యకర్త నుంచి మంత్రి వరకు స్థానిక లక్ష్మణ్ కుమార్ ఎదిగారని అన్నారు. ధర్మపురి అభివృద్ధి కోసం అవసరమైన అన్ని పనులు మంజూరు చేస్తామని అన్నారు. గతంలో విధ్వంసం జరిగిన పాలనను గత 20 నెలల కాలంలో గాడిలో పెడ్తున్నామని అన్నారు. నీటిపారుదల శాఖ లో 10 వేల కోట్ల విద్యుత్ బకాయిల, 40 వేల కోట్ల బిల్స్ బకాయి పెట్టారని అన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేర్చే దిశగా శక్తి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీర్వాదం అందించాలని కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఏ పని ఉన్నా తాను తీసుకుర్ఘుటానని అన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల జారీ తో పాటు ప్రస్తుతం ఉన్న కార్డులలో నూతన సభ్యుల నమోదు జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నమోదు చేసి రైతు పండుగ చేశామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని అన్నారు. శ్రావణ మాసంలో రేషన్ కార్డుల పంపిణీ పండుగ జరుగుతుందని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో పేదల సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని అన్నారు. మంత్రులను కోరిన వెంటనే సమయం అందించారని తెలిపారు. ప్రతి ఎన్నికల సమయంలో తనకు లీడ్ ధర్మారం మండలం ఇచ్చిందని తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను నిర్మిస్తామని మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు మాట ఇచ్చి తప్పారని, అసెంబ్లీ లో మాజీ సీఎం కేసిఆర్ సైతం ప్రకటించారని అన్నారు. మా ప్రాంతం నుంచి నీళ్ళు ఇతర ప్రాంతాలకు తరలించారని, ఇక్కడ రైతుల పక్షాన అనేక పోరాటాలు చేసినప్పటికీ పనులు చేయలేదని అన్నారు. ధర్మపురి ప్రాంతంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇవ్వాలని పోరాటాలు చేస్తే గత ప్రభుత్వాలు అణిచివేసాయని అన్నారు. వ్యవసాయం పై ప్రజలు అధికంగా ఆధారపడి ఉంటారని అన్నారు. వెల్గటూర్, ధర్మారం చివరి ఆయకట్టు నీరు వచ్చేలా ప్లాన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, అదనపు కలెక్టర్ డి.వేణు, పెద్దపల్లి ఆర్.డిఓ గంగయ్య. సంబంధిత అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# యూరియా లేక రైతుల అవస్థలు...!

**- ప్రైవేటును ఆశ్రయిస్తే రూ. 30అధికం - అన్నదాతలపై భారం - పట్టింపు లేని అధికారులు**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు.యూరియా ఒక్క రైతు కునాలుగు లేదా ఐదు మాత్రమే ఇస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. మూడు రోజులుగా ప్రాథమిక వ్యసాయ సహకార సంఘం లో యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ప్రైవేట్ దుకాణాలను ఆశ్రయిస్తే రూ. 270 ఉంటే దళారులు రూ. 30లు అధికంగా వసూలు చేస్తున్నారని



అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదని, పేరుకే ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్లు ఉన్నారు, కానీ రైతుల కష్టాలను నెరవేర్చేందుకు కాదా అని పలువురు రైతులు మండిపడుతున్నారు.-

**యూరియా అందుబాటులో ఉంచాలి.**



ప్రస్తుతం వరి నాట్లు వేస్తున్నాం. పత్తి మొక్కజొన్న ఇతర పంటలకు యూరియా ఎక్కువగా అవసరం ఉంది. సొసైటీ కి వస్తే యూరియాలేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. యూరియా అందుబాటులో ఉంచితే రైతులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది.

**- పిట్ల నాగరాజు రైతు**

### రాజన్న ఆలయంలో

# ఉద్యోగులు విధులు సక్రమంగా నిర్వహించాలి

**- ఆలయ కార్యనిర్వహణాధికారి రాధా బాయి**

**సూర్య, వేములవాడ**

శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో పలు విభాగాలను కార్యనిర్వహణాధికారి రాధా బాయి ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మెయిన్ టెంపుల్, ప్రసాద తయారీ విభాగం, ప్రసాద విక్రయ విభాగం, ప్రోటోకాల్ విభాగం, సెంట్రల్ గోదాం, బుకింగ్ కౌంటర్, ప్రచార శాఖ, భక్తుల సమాచార కేంద్రాల్లో నిర్వహణ తీరును ఆమె సమీక్షించారు.అధికారులు, సిబ్బందితో సమావేశంలో ప్రసాదాల తయారీలో ఉపయోగించే పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి



సారించాలని, స్వామివారికి నివేదించే ప్రసాదం శుద్ధి, ప్రమాణాల పరంగా లోపం లేకుండా ఉండేలా చూడాలని ఆమె సూచించారు. సెంట్రల్ గోదాంలో సరుకుల నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణ, టికెట్ కౌంటర్లలో జరిగే లావాదేవీలు, సమాచార కేంద్రాల్లో భక్తులకు అందే సేవలపై సమీక్ష జరిపారు. టికెట్ల జారీ విధానం సక్రమంగా కొనసాగాలని, ఉద్యోగులంతా సమయపాలన పాటించాలనీ స్పష్టంగా తెలిపారు.భక్తుల సమాచార కేంద్రంలోని సిబ్బంది భక్తులతో మర్యాదగా వ్యవహరించాలనీ, ప్రసాద నాణ్యతలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రతి విభా గంలో రికార్డుల నిర్వహణ సరైన విధంగా కొనసాగించాలని సూచించారు.

## బీసీ నినాదంతో ఉద్యమిస్తాం...

**- రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



బీసీ సాధనే లక్ష్యంగా బీసీ నినాదంతో దేశాన్ని అట్టుడికిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో జిల్లా అధ్యక్షుడు వీరబోయిన మల్లేష్ యాదవ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పర్శ హన్మాండ్లు హాజరై ఈనెల 7న గోవాలో జరిగే ఓబిసి పదవ మహాసభ విజయవంతం చేయాలని గోడ ప్రతులు,కరపత్రాలను బీసీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ బిసి జనాభా ప్రతిపాదికన అన్నిరంగాల్లో అంతే వాటా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.1990 ఆగస్టు 7న మాజీ ప్రధాని వి.పి సింగ్ మొదటిసారిగా మండల కమిషన్ సిఫార్సులు అమలు చేస్తున్నట్లు ప్రకటించారని, ఆరోజును మండల్ రోజుగా బీసీలందరూ భావిస్తున్నందున,ఆగస్టు 7న జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీలు పోరాడితే పోయేది ఏమీ లేదని బానిస సంకెళ్లు తప్ప అని అన్నారు.బీసీలమని చెప్పుకునేందుకు గతంలో బీసీలు భయపడ్డారని ఈరోజు బీసీలమని సగర్వంగా చెప్పుకునే రోజులు వచ్చాయంటే,బీసీ ఉద్యమాలవలనే అది సాధ్యమైనదని వారు అన్నారు.బీసీలు ఐక్యంగా పోరాడితేనే బిసి రిజర్వేషన్లు సాధించుకుంటామని,కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను,కేంద్ర బడ్జెట్లో బీసీలకు జనాభా దామాష ప్రకారం నిధులను కేటాయించాలని,బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.బీసీలు ఉద్యమం లో భాగస్వాములై మన హక్కులను సాధించుకుందామని వారు పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేష్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్,నాయకులు పాల్గొన్నారు.

# బోయినపల్లిలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది...

**సూర్య బోయినపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో శ్రీ శ్రీ పరమహంస రామనంద స్వామి యోగాశ్రమంలో ముక్తానంద స్వామి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ గీత ధ్యాన జ్ఞాన మందిరాన్ని ప్రముఖులచే ప్రారంభించుకున్నారు. దీంతో బోయినపల్లిలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శ్రీ గీత ధ్యాన జ్ఞాన మందిరాన్ని భక్తుల సహాయ సహకారాలతో నిర్మించగా పుణ్యాహవచనం, యజ్ఞం, హోమం అభిషేకాలు నిర్వహించిన అనంతరం ధ్యాన మందిరాన్ని ముక్తానంద స్వామితో పాటు పలువురు స్వాములతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి



భక్తులు అధిక సంఖ్యలో హాజరు కాగ వారికి రాధానంద స్వామి, శ్రీ నారాయణ నంద స్వామి, శ్రీ భూపతి శ్రీనివాస్, కోడం భూమయ్య, శ్రీ సాయిరాం శ్రీ గసికొండ దామోదర్, శ్రీ మాతా శ్రీ శివ ప్రియలు హాజరై భక్తి గీతాలు పాడి ప్రవచనాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా దూస భాస్కర్ మాట్లాడుతూ ఆశ్రమంలో ప్రతినిత్యం పూజలు హోమాలు అభిషేకాలు నిర్వహించబడతాయని తెలిపారు ప్రతి అమావాస్యకు ముందు రోజు చతుర్దశి రోజు భగవద్గీత, పారాయణం, గీతోపదేశం, ప్రవచనాలు సందేశాలు వినిపించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు .భక్తులు రోజు జరిగే నిత్య పూజలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. కార్యక్రమంలో దూస భాస్కర్,బిల్లా రాకేష్, శ్రీపతి శ్రీనివాస్, శ్రీపతి దేవయ్యతో పాటు భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### స్నేహితుల దినోత్సవం సందర్బంగా...

## 16 ఏండ్లకు కలిసిన స్నేహితులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లిలో కలిసి 16 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న మిత్రులు ఆదివారం స్నేహితులు దినోత్సవం సందర్బంగా కలుసుకున్నారు. చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు,2008-09 సంవత్సరంలో జడ్పి హై స్కూల్లో పదవ తరగతి పూర్తి చేశామని గుర్తు చేశారు,స్నేహితులు దినోత్సవం సందర్బంగా కలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు,ఉదయం నుండి సాయంత్రం వరకు స్నేహితుల ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో సుజాత,సరిత,జ్యోతి,స్రవంతి,రాజేశ్వరి,శిరిషా,లావణ్య,రజిత రాధ, ప్రమోష,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లిలో వాహనాల తనిఖీ

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రంలో పోలీసులు వాహనాల తనిఖీని విస్తృతంగా నిర్వహించారు. బోయిన్పల్లి నుండి గంగాధరకు వెళ్లే రహదారిలో ఎస్సై రాజ్ కుమార్ తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు.అలాగే వాహన ధ్రువ పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి వాహనదారుడు విధిగా లైసెన్స్ ఇన్సూరెన్స్ అర్‌సి దగ్గర ఉంచుకోవాలని తెలిపారు .తాగి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇట్టి తనిఖీల్లో ఏఎస్ఐ మల్లేశం, సిబ్బంది ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్**

**సూర్య గంభీరావుపేట**



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు, సంక్షేమ పథకాలతో పాటు ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి ప్రతి గడపకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీలకు వచ్చే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నరసయ్య, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల ఆర్ఎంపీ పి.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షులుగా దుద్దెడ రాజు గౌడ్

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల ఆర్ ఎం పి, పి ఎం పి ల అధ్యక్షులుగా మం డలం లోని సోమా రంపేట గ్రామానికి చెందిన దుద్దెడ రాజు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నకయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో సమావేశం జరిగింది. ఎన్నకలు నిర్వహించగా ప్రధాన కార్యదర్శిగా జగ్గీరాజు గా కోశాధికారిగా వెంకటస్వామిఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి మల్లయ్య, రేపాక కనకయ్య, వోల్లాల రాజు, ఆంజనేయులు,కూణబోయిన కనకయ్య, పల్లెలక్ష్మణ్, మల్లారెడ్డి, గరిగే లక్ష్మణ్, మల్లయ్య, రాజు, వినోద్ ,తదితరులు పాల్గొన్నారు.



సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com

జగిత్యాల

సోమవారం 4 ఆగస్టు 2025 4


# దాహం... దాహం... తీరేది మరెప్పుడూ...!

**- మంచి నీటికోసం కాలని వాసుల అగచాట్లు - వారం రోజులుగా నిలిచిన మంచి నీటి సరఫరా**
**- తాగడానికి, స్నానానికి తప్పని తిప్పలు - పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది**

**సూర్య,రాయికల్**

పాలకులు మారుతున్న,అధికారులు మారుతున్న ప్రజల కష్టాలు మాత్రం తీరుతలేవు.కాలని ఏర్పడి ఏళ్లు గడుస్తున్న కాలని వాసుల సమస్యలు మాత్రం తీరడం లేదు.దీనికి తార్కణమే రాయికల్ మున్సిపల్ కేంద్రం లోని ఇందిర నగర్ కాలనీ. కాలని ఏర్పడి ఏళ్లు గడుస్తున్నప్పటికీ పాలకులు మారుతున్న, అధికారులు మారుతున్న కాలని వాసుల నీటి కష్టాలు మాత్రం తీరడం లేదు. కాలని లో దాదాపు 250కి పైగా కుటుంబాలు కాలనినీ ఆనుకునివున్న మంచి నీటి బావి మోటార్ పైన ఆధార పడి జీవిస్తున్నారు.ఈ బావి మోటర్ ద్వారానే డైరెక్ట్ పంపింగ్ వ్యవస్థ ద్వారా కాలని వాసులకు నిత్యావసరాలకోసం తాగు, స్నానాలకు నీరు అందిస్తున్నారు.ఏళ్ల తరబడి నుండి ఇదే వ్యవస్థ ద్వారా నీటి సరఫరా జరుగుతుంది.కనీసం క్లోరినేషన్ చేసే వ్యవస్థ కూడా లేదని కాలని వాసులు వాపోయారు.మంచి నీటి



సరఫరా కోసం ట్యాంక్ నిర్మాణం చేపట్టి ఏళ్లు గడుస్తున్న,ఇప్పటికీ పూర్తి కాలేదు.దీంతో డైరెక్ట్ పంపింగ్ వ్యవస్థ ద్వారా నీటి సరఫరా కొనసాగిస్తున్నారు కాలని వాసులకు. కాగా ఇట్టి నీటి సరఫరా చేసే బావి మోటార్ చెడి పోయి వారం రోజుల కు పైగా గడుస్తుంది.అప్పటి నుండి ఇప్పటి వరకు నీటి సరఫరా లేకపోవడంతో కాలని వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇట్టి సమస్య పరిష్కరించాలని అధికారులు,పాలకులకు విన్నవించినప్పటికీ పరిష్కరించే వారు కరువయ్యారని కాలని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి సరఫరా లేకపోవడంతో డబ్బులు పెట్టి త్రాగేనీరు కొనుక్కోవడం జరుగుతుందని మహిళలు వాపోయారు.నల్లా నీరు రాకపోవడంతో స్నానాలకు,నిత్యావసరాల కోసం నీటి కోసం సేద బావుల వద్దకు వెళ్తితే,అట్టి ఇళ్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారనీ మహిళలు కన్నీటి పర్యంతం అయ్యారు.కాలని ఏర్పడి ఏళ్లు గడుస్తున్నప్పటికీ, ఇప్పటికీ మంచినీటి వ్యవస్థ సక్రమంగా ప్రజలకు అందే చర్యలు చేపట్టక పోవడం శోచనీయమని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు,మున్సిపల్ కమిషనర్ స్పందించి తక్షణమే మంచినీటి వ్యవస్థ పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# జిల్లా స్వర్ణకార సంఘం సభ్యత్వ నమోదు ప్రారంభం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా స్వర్ణ కార సంఘము కరపత్ర ఆవిష్కరణ సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా స్వర్ణకార సంఘం ఆదివారం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల జిల్లా స్వర్ణకార సమాజం ఉనికిని అస్థిత్వానికి నాటి నుండి నేటి వరకు అగ్రస్థానంగా ఉంటు వస్తుందని, వృత్తిపరంగా మనం ఒక్క చోట చేరి మన సత్తాను మన అస్థిత్వాన్ని చాటాల్సిన సమయం అసన్నమైందని అన్నారు. కలిసికట్టుగా నిలబడడం అనివార్యంగా మారింది కాబట్టి ఇప్పటికి జిల్లాలో దశాబ్ద కాలం వెనక్కి వెళ్ళి పోయాం అలాగే 9 సంవత్సరాల క్రితం జిల్లా ఎన్నికల్లో 2058 ఓట్లు ఉండగా నేడు అవి 424 ఓట్లకు కుదించబడి దాదాపు



1634 మంది సభ్యుల ఓటు హక్కులను హరించారని, ఇలా ఎందరో ముఖ్యమైన సంఘానికి ఎంతో సేవ చేసిన పెద్దలను విస్మరించడం హాస్యాస్పదం వారిని అగౌరవపరచడమే అవుతుంది. కావున ఇలాంటి తప్పిదాలు జరగడంతో ఓటు హక్కులు కోల్పోయిన వారి మనోవేదన నుండి ఈ సంఘము (జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘము) (రి.నెం.455-2025) రిజిస్ట్రేషన్‌తో ఆవిర్భవించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సంఘము అధ్యక్షులు ఇల్లేందుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి గంగా ప్రసాద్, జిల్లాఉపాధ్యక్షులు బొందుకూరి అగయ్య, సహాయ కార్యదర్శి భూమాచారి,కోశాధికారి బెజ్జారపు శ్రీధర్ కుమార్,కార్యవర్గ సభ్యులు కట్ట నవీన్ కుమార్, ఈశ్వరోజు శ్రీకాంత్, కుల పెద్దలు వంగల సంజీవ్,కట్ట విజయ్, కత్రోజు అజయ్, ఇల్లేందుల శ్రీనివాస్, ఇల్లేందుల బ్రమ్మయ్య, తునికి వెంకటాచారి, కోటగిరి వేణుమానోహర్, తుమ్మనపెల్లి గంగాధర్, వంగళ రామ స్వామి, తుమ్మనపెల్లి రవి, పాంచాల శ్రీనివాస్, కడార్ల రవి కుమార్, సింహారాజు శ్రీనివాస్, గుగ్గిళ్ల రమణ, మారుతీ, ఎగ్యారపు ఆనందం, కత్రోజు వినయ్, జిల్లా స్వర్ణ కార సభ్యులు, కుల బంధావులు పాల్గొన్నారు.

# వార్డ్ మెంబర్ కూడా కానీ కృష్ణారావు ఎమ్మెల్యేకు సవాళ్లు విసరడం ఎంతవరకు సమంజసం

**- సవాళ్లతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు బీఆర్ఎస్ నాయకులు**

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని అయిలాపూర్ రైతు వేదికలో ప్రెస్ మీట్ నిర్వహించిన మండల బీఆర్ఎస్ నాయకులు మధ్యలోనే ప్రెస్ మీట్‌ని అడ్డుకున్న పోలీసులు, ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మాట్లాడుతూ ఇరవై ఏండ్ల నుండి రాజకీయం చేస్తూ కనీసం వార్డ్ మెంబర్‌గా, కౌన్సిలర్‌గా, ఎంపిటిసిగా గెలవని చిన్న నాయకుడు జువ్వాడి కృష్ణారావు రాష్ట్రంలోనే ముఖ్యమైన నూటా యాభై మంది ప్రజా ప్రతినిధుల్లో ఒకరైన ఎమ్మెల్యే సవాల్‌కి పిలవడం సిగ్గుచేటని అన్నారు.మండల నాయకు లమైన మేము మీ రేవంత్ రెడ్డిని సవాల్‌కి పిలిస్తే ఎలా ఉంటదో కృష్ణారావు కూడా ఎమ్మెల్యే సంజయ్‌ని



సవాల్ కి పిలవడం అదేవిదంగా ఉందని ఎద్దేవా చేసారు.సవాళ్లు బంద్ చేసి కోరుట్ల ప్రజలు అయిదు సార్లు ఎందుకు ఓడగొట్టిన్రో ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరారు.గ్రామాల్లో యూరియా కొరత ఉందన్న విషయం వాస్తవమని, అధికారంలో ఉండి రైతులకు మేలు చేయాలి తప్ప, ప్రతిపక్ష నాయకులని రెచ్చగొట్టి పబ్బం గడుపు కోవడం తగదని అన్నారు.మీరు ఎంత రెచ్చగొట్టిన మేము ప్రజలపక్షాన ఉంటం తప్ప నీ లాంటి చిన్న స్థాయి నాయకుల మాటలు పట్టించుకోమని అన్నారు.ధర్మపురి వాసి అయిన జువ్వాడి కృష్ణారావుకు అయిదు సార్లు ఓడగొట్టిన కోరుట్ల నియోజవకవర్గ ప్రజలంటే ఈర్ష అని, అందుకే ప్రశాంతంగా ఉన్న కోరుట్లలో అలజడి సృష్టిచాలని కుట్ర చేస్తున్నారని అన్నారు.మీరు ఎన్ని కుట్రలు చేసిన మా కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరం కలిసి ఉంటామని తెలిపారు. అంత లోనే ప్రెస్ మీట్‌ని పోలీసులు అడ్డుకున్నారు. ప్రెస్ మీట్ పెడితేనే భయపడే కృష్ణారావుకు సవాళ్లు ఎందుకని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎస్ఐ వెస్లీ చర్చిలో వన మహొత్సవం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో ఆదివారం నాడు చర్చి కాంపౌండ్‌లో, ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. జగిత్యాల పాస్ట్రేట్ చైర్మన్, ఆలయ గురువు జీవరత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో చర్చి కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఒలివ మొక్కను నాటారు.ఈ సందర్భంగా జీవరత్నం పరిశుద్ధ బైబిల్ గ్రంథంలో విశిష్టత కలిగిన ఒలివ మొక్క ప్రత్యేకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి

**సూర్య ఎండపల్లి /వెల్గటూర్**



వెల్గటూర్ మండలంలోని కోటి లింగేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం సందర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోటి లింగేశ్వర స్వామి నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లక్ష్మణ్ కుమార్ పాల్గొని,ఆలయ కమిటీ చైర్మన్ పుదురి రమేష్,పాలకవర్గానికి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కమిటీ సంపూర్ణ నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సన్మానం

**సూర్య మెట్‌పల్లి**





పట్టణంలోని కొత్త బస్టాండ్ ముందు గౌరమ్మ వంటిల్లు రెస్టారెంట్, మెస్ ఓపెనింగ్ సందర్భంగా టియుడబ్ల్యుజే (ఐజేయూ) ప్రింట్ మీడియా మెట్‌పల్లి అధ్యక్షుడు భూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్‌లను రెస్టారెంట్ నిర్వాహకుడు రాంపల్లి నాగేశ్వర్ ఆత్మీయంగా సన్మానించారు.

# మున్నూరు కాపు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**- ముఖ్య అతిథిగా హాజరైన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం పట్టణ కేంద్రంలోని పటేల్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.





నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 4 ఆగస్టు 2025 5


# బనకచర్లకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకం

**-కాళేశ్వరం ప్రాజెక్టు పై బీఆర్ఎస్ వారు నిస్సిగ్గుగా, నిర్లజ్జగా మాట్లాడుతున్నారు -అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు**

**-రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**సూర్య-గోదావరిఖని:**
పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు కు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తి వ్యతిరేకమని, తనతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆ ప్రాజెక్టును వ్యతిరేకి స్తున్నారని రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక్కడి అంతర్గాం మండలం ముర్ మూర్ వద్ద రూ.75.742 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఆదివారం పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు హర్కర వేణుగోపాలరావు, ఎమ్మెల్యే లు రాజ్ ఠాగూర్, విజయ రమణారావు, మేడిపల్లి సత్యం తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అంతర్గాం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బనకచర్ల పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి లోకేష్ వ్యాఖ్యలు సరైనవి కావని, పోలవరం-బనకచర్ల పై తనతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి లేఖ రాసి ఆ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో చేపట్టవద్దని తేల్చి చెప్పినట్లు మరో మరో స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వారు చేస్తున్న ఆరోపణలన్నీ నిరాధారమని, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కుట్రలు చేస్తున్నారని, అసలు బీఆర్ఎస్ వారు వారి ప్రభుత్వ హయాంలో తగిన





జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ వారు నిస్సిగ్గుగా, నిర్లజ్జగా మాట్లాడుతు న్నారని, త్వరలోనే తమకు కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన నివేదిక ను కేబినెట్‌లో ప్రవేశపెట్టి అప్పుడు వారి బాగోతం ఏంటో ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్లు వృథా అయ్యాయని, ప్రాణహిత నదిపై కొమరం భీం జిల్లా, కౌతల మండలం లోని తుమ్మిడిహట్టి (తుంబడిహట్టి) గ్రామం వద్ద అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఉంటే 16.40 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేవని అన్నారు. రూ.38 వేల కోట్లతో పూర్త య్యే ఈ ప్రాజెక్టు ను పక్కనపెట్టి లక్ష కోట్లు దండుకునేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిం చారని ఆరోపించారు. మేడిగడ్డ కూలింది, 3 బ్యారేజీల ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు , భద్రాచలం కొట్టుకపోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు. నేషనల్ డ్యాన్స్ సేఫ్టీ అథారిటీ వారు కాళేశ్వరం డిజైన్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని లిఖితపూర్వకంగా నివేదిక ఇవ్వడం జరిగిందని, రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి ఏ విధంగా రిపేర్ చేయాలనే ఆలోచ న చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ శాఖల సమన్వయంతో మేడిగడ్డ కూలిపోయినప్పటికీ 2,081 లక్షల టన్నుల వరి ధాన్యాన్ని పండించి రికార్డ్ సృష్టించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయంలో నిలిచిపోయిన బ్యారేజీలు, ప్రాజెక్టులు పూర్తిచేసి గోదావరి నది జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ పది లక్షల రూపాయలు మంజూరు, ఎన్ని కల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆ ప్రాజెక్టును కూడా త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దోడ్డు బియ్యం సరఫరా చేసిందని కానీ ఆ బియ్యం 80 శాతం అక్రమార్కుల చేతుల్లోకి, రీసైక్లింగ్ కు ఉపయోగపడిందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 60 వేల నూతన రేషన్ కార్డుల జారీ చేశామని , రామగుండం ప్రాంతంలో అదనంగా 6500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా 85 శాతం జనాభా కు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ డీఎస్.చౌహాన్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ్య గౌడ్ తదితరులతోపాటు ఇరిగేషన్ శాఖ ఉన్నతా ధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో భాగంగా స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మంత్రులు అందజేశారు.

## అడ్రియాల కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఇంచార్జ్ గా సంపత్

**సూర్య, సెంటినరీ కాలనీ**

అడ్రియాల డివిజన్ ఐ.ఎన్. టీ.యూ.సీ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ వర్కర్స్& హౌ టు సోర్సింగ్ లేబర్ యూనియన్ ఇంచార్జ్ గా కే.సంపత్ ను నియమించినట్లు యూనియన్ సెంట్రల్ సెక్రటరీ, అర్జీ-3 ఇంచార్జ్ ఉడత శంకర్ యాదవ్ తెలిపారు. ఈమేరకు సెంటినరీ కాలనీలోని ఐఎన్ టియుసి కార్యాలయంలో సంపత్ కు నియామక పత్రాన్ని అందించారు.

## బి జె పి వైపు చూస్తున్న పలువురు నాయకులు

**సూర్య ఎలిగేడు**



బీజేపీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరేందుకు అనేక మంది నాయకులు సంసిద్ధంగా ఉన్నారని బిజెపి మండల ప్రభారీ కంక ణాల జ్యోతి బస్, ఎలిగేడు బీజేపీ మండల అధ్యక్షుడు గాదె రంజిత్ రెడ్డిలు అన్నారు. మండల కేంద్రం లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు.ఈ నెల 5 న రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు నర పారాజు రాంచంద్ర రావు పెద్ద పల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఎం బి గార్డెన్‌లో జరిగే సమావేశానికి ఆయన హాజరు కానున్న తరుణంలో మండలంలోని 12 గ్రామాల్లో ఉన్న బి జె పి శ్రేణులు, యువకులు, మేధావులు కార్యకర్తల సమావేశంనకు జన సమీకరణకు ప్రజలను ఆ దిశగా సమయత్తం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గా నియామకమైన మొదటి సారి పెద్దపల్లి జిల్లా కు బి జె పి శ్రేణుల అదృష్టం గా భవిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కాగా ఈ కార్యక్రమం జిల్లా బి జె పి అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆదేశాలు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి సూచనల మేరకు చేస్తున్నట్లు తెలిపారు. నాయకులు గుజ్జుల మల్లారెడ్డి, గోపు సురేందర్ రెడ్డి,అమర గండ గంగయ్య, మల్లారపు అంజయ్య, రాయ పాక మనోహర్,చౌదరి తిరుపతి,ఎడ్ల సతీష్,లెంక మల్లరెరెడ్డి,అసంపల్లి రవి,బోగే కిరణ్ ఎడ్ల సతీష్,అడ్డ గుంట తిరుపతి గౌడ్,కోడూరి శ్రీనివాస్,బోగే కిరణ్,కోటగిరి రాజేందర్,బోగే సతీష్,గడ్డం సతీష్ రెడ్డి,బోగా రమేష్ వివిధ గ్రామాల బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

## భక్తుల సందడితో ఆదివారహా స్వామి దేవాలయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్ర సిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరహాస్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మాసం పురస్కరించుకొని రెండవ ఆదివారం రోజున భక్తులు, భారీ ఎత్తున రాష్ట్ర నలుమూలల నుండి హాజరయ్యారు. ఉదయం నుండే ఆలయంలో భక్తుల సందడి పోటెత్తింది. ఆలయంలో పూజల అనంతరం పలువురు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీగా భక్తులు పోటెత్తడంతో కమాన్ పూర్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మరో మూడు రోజు ల్లో స్వామివారి జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరగడం ఉండడంతో భక్తులు ముందస్తుగానే శ్రావణమాసాన్ని పురస్కరించుకొని పూజలు నిర్వహించుకుంటున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్ర ఐటి మంత్రివర్యులు మేనిఫెస్టో చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసి ఉద్యమకారుల ఆకాంక్ష సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయమని అభ్యర్థిం చినట్లు ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్ తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు శంకర్ తెలిపారు. ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్న కాస్త సమయం పట్టినప్పటికీ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి హామీ ఇచ్చారు. కాస్త ఓపిక పట్టండని చెప్పడం జరిగింది.

## ఈద కుటుంబానికి పలువురి నాయకుల పరామర్శ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ ఈద రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఆదివారం పలు వురు నాయకులు ఆమె భర్త మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణరెడ్డిని తమ స్వగృహం గంగారంలో పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రాజమ్మ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కార ణాల ను అడిగి తెలుసుకున్నారు. ఈద సత్యనారాయణరెడ్డిని పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ జూ కంటి శిరిష అనిల్, వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బైరి ప్రభాక ర్, రైల్వే కాంట్రాక్టర్ గుడ్ల రాజేశం, మాజీ ఎంపీటీసీ సుముఖం మల్లారెడ్డి , సీనియర్ పాత్రికేయులు కాంగ్రెస్ నాయకులు బాలే శివ ప్రసాద్ , కాంగ్రెస్ నాయకులు కూస సతీష్ , పింగిలి గోపాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు చీర ఓదెలు, పంచాయతీ కారోబార్ విట్టం సంపత్, ప్రముఖ వ్యాపారి గుడ్ల శ్రీనివాస్, సింగం ప్రకాష్, నాయకులు కొనుకటి శ్రీకాంత్, గుడ్ల నరేష్ కుందేళ్ళ రవి, ముంజాల శ్రీనివాస్, పింగిలి శివారెడ్డి, మేడిద రామన్న, పెండ్లి రాజయ్య, ఆవుల ప్రతాపరెడ్డి, ఆవుల తిరుపతి పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల కోసం కష్టపడ్డ నేత పుల్లయ్య

**-చిత్రపటానికి నివాళులు అర్పించిన బి.ఎన్.కే.ఎస్.ఎస్.నాయకులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (బి.ఎన్.కే. ఎస్.ఎస్) మంథని మండల అధ్యక్షులు నామిని పుల్లయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి యూనియన్ నాయకులతో కలిసి పరామర్శించి వారి చిత్రపటానికి నివాళులర్పించారు. సీనియర్ నాయకునిగా సంఘానికి వారు అందించిన సేవలు మరువ లేనివని, నిత్యం కార్మికులతో మమేకమై సంఘం బలోపేతానికి కృషి చేశారన్నారు. అలాంటి నాయకుడిని కోల్పోవడం సంఘానికి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు తిరునహరి రాజు, బైరి శం కర్,ఎస్.కె షరీఫ్, బొద్దుల రామ్ నారాయణ, చిప్ప బాబు, కుమ్మం లక్ష్మీనా రాయణ, మిట్టపల్లి సతీష్,ఇటిక్యాల సుధాకర్, రాచర్ల చంద్రమౌళి, శ్రీను, కనుకుంట్ల బాబు, జూపాక సమ్మయ్య, నాయిని రవి, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్ష పేరిట అక్రమ బదిలీలను ఆపండి

**- అధికార పార్టీ నాయకులకు భజన చేయడం కాదు కార్మికుల ప్రాణాలను కాపాడండి**

**- సింగరేణి అధికారులకు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి 'కొప్పుల'**

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్‌లో అధికారుల పోకడలు రోజురోజుకు వింతగా మారుతున్నాయని, రాజకీయ కక్ష పేరిట కార్మికులను బదిలీలు చేయడం ఇప్పటికైనా ఆపాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సింగరేణి అధికారులకు సూచించారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని టిబిజికెస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి లో 9 నెలల తర్వాత గత నెల 30, 31న జరిగిన మెడికల్ బోర్డులో పిలిచిన ఉద్యోగుల్లో యాభై ఐదు మందిలో కేవలం ఐదుగురిని మాత్రమే అన్ ఫిట్ చేయడం దారుణమని అన్నారు. సింగరేణి అధికారులు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు భజన చేయడం ఆపి కార్మికుల ప్రాణాలు కాపాడేందుకు పూర్తిస్థాయిలో పని స్థలాల్లో రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మైనింగ్ స్టాఫ్ కార్మికులకు సూట బుల్ జాబ్ అని చెప్పి జనరల్ అసిస్టెంట్‌గా మార్చడం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఫల్యం అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వందకు వంద శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కోరారని, మెడికల్ బోర్డుకి ఇబ్బంది జరుగుతుందని 80 నుండి 90 శాతం ఇన్వాల్యుయేషన్ చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ సింగరేణి లో 19 వేల మందికి ఉద్యోగాలు కల్పించారని, కానీ ఇప్పటి పరిస్థితిని చూస్తే రాబోయే రోజుల్లో కారుణ్య నియామకాలను కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి లో రాజకీయ జోక్యం పెరిగిపోయి మంత్రులు, ఎమ్మెల్యేలు ఆధిపత్యం నడుస్తుందని, టీబీజీకేస్‌లో పనిచేసే నాయకులను ఇబ్బంది పెట్టే కుట్రలు జరుగుతున్నాయని, ఇది మంచి సాంప్రదాయం కాదని అన్నారు. రాజకీయ జోక్యంతో బదిలీ అయిన టీబీజీకేస్ నాయకులు మాదాసు రామ్మూర్తి, జావిద్ పాషా, కొమురయ్య ల కక్ష పూరితమైన బదిలీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో రక్షణ వైఫల్యాలు జరుగుతున్నాయని మందమర్రి లో జరిగిన ప్రమాదంలో ఎస్డిల్ యాక్టింగ్ ఆపరేటర్ రాచపల్లి శ్రావణ్ కుమార్ మరణించడం దురదృష్టకరమని, రక్షణ కమిటీ సమావేశాలు జరగడం లేదని, యాజమాన్యం సింగరేణి కార్మికుల రక్షణపై ఎలాంటి శ్రద్ధ లేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఈశ్వర్ ఆరోపించారు. మెడికల్ బోర్డులు అప్లై చేసుకున్న వారందరిని వందశాతం అన్ఫిట్ చేస్తామని ఎలక్షన్ల ముందు వాగ్దానాలు చేసిన ఏఐటియుసి, ఐఎన్ టియుసి నాయకులు కార్మికుల నోట్లో మట్టి కొట్టారని, ఇటీవల జరిగిన మెడికల్ బోర్డు ను పునః సమీక్షించి కార్మికులకు న్యాయం చేయాలి డిమాండ్ చేశారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధు, టిబిజికేస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, మాదాసు రామ్మూర్తి, నూనె కొమరయ్య, వడ్డేపల్లి శంకర్, నాగెల్లి సాంబయ్య, మేడిపల్లి సంపత్, చెల్పూరి సతీష్, రమేష్, అన్వేష్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, ముదంనపల్లి రాజేశం, చెలుకలపల్లి శ్రీనివాస్, చల్లా రవీందర్ రెడ్డి, దూట శేషగిరి, కొండ్ర అంజయ్య, వాసార్ల జోసెఫ్ పాల్గొన్నారు.



## వినియోగ దారులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణ రావు**

**సూర్య మెట్‌పల్లి**



రెస్టారెంట్‌కు వచ్చే వినియోగ దారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు అన్నారు. ఆదివారం రాంపెల్లి నాగేశ్వర్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన గౌరమ్మ వంటిల్లు రెస్టారెంట్, మెస్ ను కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ కిచెన్, పరిసరాలను పరిశీలించారు. యువత వ్యాపారాలు చేస్తూ ఉపాధిని పొందుతూ ఉన్నతంగా ఎదగాలని అన్నారు. రెస్టారెంట్ లో నాణ్యమైన భోజనాన్ని అందించి వినియోగదారుల ఆధార అభిమానాలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, మండల అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్, కంబ సురేష్, ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు భూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, అమ్మచారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్, ఏనుగందుల ఉదయ్ కుమార్, తోట అజయ్, హరీష్ హిందూ, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి.

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్**

**సూర్య గంభీరావుపేట**



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు, సంక్షేమ పథకాలతో పాటు ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి ప్రతి గడపకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీలకు వచ్చే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నరసయ్య, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా పద్మశాలి సంఘం ఎన్నికలు

**- అధ్యక్షులుగా భోగ రాజేశం ఎన్నిక**

**సూర్య, రాయికల్**




స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు ఆదివారం పద్మశాలి సేవా సంఘం కళ్యాణ మండపంలో జరిగాయి. అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి, ఉపాధ్యక్ష బరిలో నిలిచిన అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. గత పది రోజులుగా కుటుంబ సభ్యులతో కలిసి బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్ల ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. అభ్యర్థులు అధిక ఓట్లు సంపాదించాలని ఓటర్లను ప్రసన్నం చేసేందుకు ప్రచారం చేస్తూ ఎన్నికల రోజైన ఆదివారం వృద్ధులు, వికలాంగులను ఆటోలపై తరలించి ఓటు హక్కును వినియోగింప చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద బరిలో నిలిచిన అభ్యర్థులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు స్థానిక సంస్థల ఎన్నికలను తలపించాయి. పద్మశాలి సంఘం ఎన్నికల అధ్యక్ష బరిలో భోగ రాజేశం,గాజంగి అశోక్, ప్రధాన కార్యదర్శి బరిలో మామిడాల లక్ష్మీనారాయణ, కడకుంట్ల నరేష్, కోశాధికారిగా బరిలో ఆడెపు నరసయ్య,కడకుంట్ల ప్రభాకర్,సామల్ల సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, మామిడాల రాజేందర్,మిట్టపెల్లి జగదీశ్వర్,శ్రీపతి లక్ష్మీనారాయణ నిలిచారు. కాగా హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా భోగ రాజేశం,ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేష్, కోశాధికారిగా ఆడెపు నర్సయ్య,ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా దాసరి రామస్వామి,ఎలిగేటి రాజ్ కిషోర్, సింగని రామదాస్, గాజంగి రాజేశం, భూమేశ్వర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల ఆర్ఎంపీ పి.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షులుగా దుద్దెడ రాజు గౌడ్

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల ఆర్ఎంపి, పిఎంపిల అధ్యక్షులుగా మండలంలోని సోమారంపేట గ్రామానికి చెందిన దుద్దెడ రాజు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నకయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో సమావేశం జరిగింది. ఎన్నకలు నిర్వహించగా ప్రధాన కార్యదర్శిగా జగ్గీరాజుగా కోశాధికారిగా వెంకటస్వామి ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి మల్లయ్య, రేపాక కనకయ్య, వోల్లాల రాజు, ఆంజనేయులు,కూణబోయిన కనకయ్య, పల్లె లక్ష్మణ్, మల్లారెడ్డి, గరిగే లక్ష్మణ్, మల్లయ్య, రాజు, వినోద్ పాల్గొన్నారు.



## స్నేహబంధం అనేది జీవితానికి మరుపురాని మధుర క్షణం

**- ప్రెస్ క్లబ్ జేపీసీ అధ్యక్షులు వాసరి రవి**

**- రాయికల్ ప్రెస్ క్లబ్ జేపీసీ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు**

**సూర్య,రాయికల్**

రాయికల్ ప్రెస్ క్లబ్ జేపీసీ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు పరస్పరం ఫ్రెండ్‌షిప్ బాండ్స్ కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జేపీసీ అధ్యక్షులు వాసరి రవి మాట్లాడుతూ స్నేహబంధం అనేది జీవితానికి మరుపురాని మధుర క్షణం అని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి స్నేహితులు అవసరం అని,మంచి స్నేహితుడు ఉండటం ఒక్కటే జీవితాన్ని మారుస్తుంది అని అన్నారు. నీవు నాకు రక్ష,నేను నీకు రక్ష,మనిద్దరం సమాజానికి,దేశానికి రక్ష అని ప్రతిన బునారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,కోశాధికారి మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి,చింతకుంట సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్,సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకరయ్య,వాసం లింబాద్రి, బొంగోని శ్రీనివాస్,శ్యాంసుందర్,కళ్లెం శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు తీగుళ్ల గోపాల్ రెడ్డి,రసూల్,గన్నవరం గంగాధర్,ఇమ్మడి విజయ్, గంట్యాల ప్రవీణ్ కుమార్, రషీద్,ఉరుమడ్ల సంజీవ్,మామిడిపల్లి లక్ష్మణ్, గట్టుపెల్లి నరేష్ కుమార్,రమాపతి రావు, షాకీర్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం అని, హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానునికి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ & ఛైర్మెన్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్ రావు, ధర్మకర్తలు భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, రమేష్, ఉమాపతి, రాజేష్, అర్చకులు నాగరాజు, తదితరభక్తులు, మాతలు పాల్గొన్నారు.

## కౌన్సిలింగ్‌తో వృద్ధుల కేసులు పరిష్కారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వ నాథం, వెల్ముల ప్రకాష్ రావు తదితరులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులు చేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని జగిత్యాల పట్టణం, మల్యాల, పెగఢపల్లి, ధర్మపురి, కోడీమ్యాల, కోరుట్ల, కథలపూర్, మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మేడిపల్లి మండలాలకు చెందిన ఆ కొడు కులు, కూతుర్లను,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో, బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధ తల్లిదండ్రులను తమ వెంట తీసుకెళ్లారు.

# గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం

## - ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు తీసుకువెళ్ళాలి - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య, వీణవంక:**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆదివారం, సోమవారం కరీంనగర్ జిల్లాలో తలపెట్టిన ఇంటింటికి ఘర్ ఘర్ బిజెపి (బిజెపి- ప్రతి ఇంటికి) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వీణవంక మండలంలోని బేతిగల్ లో బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘర్ ఘర్ బిజెపి ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 3, 4 వరకు తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి బిజెపి - ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిందని తెలిపారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే 'ఘర్ ఘర్ బిజెపి' ముఖ్య ఉద్దేశమన్నారు. బిజెపి ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ విస్తృత కార్యక్రమమని, ఇది కేవలం ఓ ప్రచార కార్యక్రమం కాదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని సంసిద్ధం చేయడానికి చేపట్టిన కార్యాచరణ అని చెప్పారు. ఈ ప్రోగ్రాం ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళబోతున్నారని తెలిపారు. మద్దతు తెలిపేందుకు 9240015366 అనే మిస్డ్ కాల్ నెంబర్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేసిందో, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడుస్తుందని, ఈ వివరాలన్నింటిని ప్రజలకు తెలియజేస్తామన్నారు. బిసి లకు సంబంధించి 42 శాతం రిజర్వేషన్లు బిసిలకే ఇవ్వాలని, ముస్లింలను కలిపి బిసిలకు ద్రోహం చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహా రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కుల సంపత్ రావు, కిషన్, ప్రధాన కార్యదర్శి మాడుగురి సమ్మిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సిలువేరు గణపతి, రామిడి ఆదిరెడ్డి, ఆరిచర్ల రాజు, దాసరి భాస్కర్, ముత్యాల రవీందర్, మడికొండ వెంకన్న, ఉడుత కుమార్, పెద్ది మల్లారెడ్డి, కొండల్ రెడ్డి, దేవాల్ రెడ్డి, నాని, మధునయ్య, బూత్ అధ్యక్షుడు ఐలయ్య, మడ్డి శ్రీకాంత్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లను మానసిక వేదనకు గురి చేస్తున్న ప్రభుత్వం

### - రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వ విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన వారి సమస్యలు పరిష్కరించకుండా తాత్సారం చేస్తూ ప్రభుత్వం వారిని మానసిక వేదనకు గురి చేస్తుందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 2024 నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికి పెన్షనరి బెనిఫిట్స్ ఇప్పటి వరకు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. జూలై 2023 నుండి నూతన పిఆర్సీ అమలు చేయకుండా ఐదు డిఏలను పెండి ంగ్ లో పెట్టి రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుండడంతో పెన్షనర్స్ ఎంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, వృద్ధాప్యంలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగులపై ఇది మరింత ప్రభావం చూపుతుందని అన్నారు. పెన్షనర్స్ కు ఈహెచ్ఎస్ స్కీమును అందుబాటులోకి తీసుకొని రావాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక ల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పెన్షనర్లకు సంబంధించిన అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరి ంచడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమన్వయ సమితి తమకు సంబంధించిన అనేక సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 11న పెన్షనర్ల ఛలో హైదరాబాద్ మహాధర్నాను తలపెట్టినట్లు ఆయన తెలిపారు. 11న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాను విజయవంతం రావడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల పెన్షనర్లు హైదరాబాద్ కు తరలిరావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టాప్ర జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్, గౌరవ అధ్యక్షుడు కట్ట నాగభూషణ చారి తదితరులు పాల్గొన్నారు.

## వనభోజన కార్యక్రమంలో మట్టి గణపతుల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల ఆర్యవైశ్య భవన్ లో వనభోజన కార్యక్రమం నిర్వహించి పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణ పతులను పంపిణీ చేశారు. వన భోజనాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘ సభ్యులు వివిధ కార్యక్రమా లను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి బహుమ తులు అందజేశారు. పలువురికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, నాయకులు గందె శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు హరి శంకర్, నూక శ్రీనివాస్, సురేష్, నాగరాజు, నార్ల రాజేందర్, గర్రెపల్లి శ్రీనివాస్, చందా చంద్రగుప్త, నార్ల శ్రీనివాస్, అనిల్, కాపర్తి అనిల్, కొమురవెల్లి హరిప్రసాద్, నార్ల నారాయణ, ఉమాశంకర్, ప్రభాకర్, మల్లేశం, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా మున్నూరు కాపులను గెలిపించుకోవాలి

**జమ్మికుంట సూర్య**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీల కతీతంగా మున్నూరు కాపు కుల సోదరులను గెలిపించు కోవాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్ అన్నారు. ఆదివారంజమ్మికుంట పట్టణంలో దుబ్బ మల్లన్న దేవస్థా నం ఆవరణలో మున్నూరు కాపు కుల బంధువుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పొనగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తోట లక్ష్మణ్ , పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల రాజేం దర్ లను ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కుల బాంధవులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్ , నాయకులు ఆకుల రాజేందర్ పటేల్ పటేల్, పొనగంటి సారంగం, కాసర్ల రాములు, మర్రి అవినాష్, పంతాటి రవీందర్ , మర్రి తిరుపతి , పొనగంటి రవీందర్, పొనగంటి శ్రీధర్ , చంద మహేందర్, ఆకుల పోశయ్య, పూరెల్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు మానవ హారం

**సూర్య కరీంనగర్**




కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమె ంట్ లో మార్చ్ 2025 ప్రవేశ పెట్టిన నూతన పెన్షన్ చట్టం వ్యతిరేకంగా దేశ వ్యాపితముగా కెంద్ర పెన్షనర్ల సమాఖ్య న్యూఢిల్లీ పిలుపు మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన కెంద్ర పెన్షనర్ s చెందిన అల్ ఇండియా పోస్టల్ , RMS పెన్షనర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం కరీంనగర్ టవర్ సర్కిల్ , హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద మానవ హారం నిర్వహించారు. నూతన పెన్షన్ చట్టం రద్దు చేయాలి కరోనా సమ యంలో వీరికి రావలసిన 36 విడుతలా నెలలు డిఏ కరువు భత్యం నిలిపి వేసి ఇంతవరకు చెల్లించలేదు వాటిని విడుదల చెయాలి.రాష్ట్ర పెన్షనర్లు కంటే కెంద్ర పెన్షనర్లు అతి హీనంగా, తక్కువ పెన్షన్ ఉందని వారితో సమానం ఇవ్వాలి కెంద్ర పెన్షనర్ వైద్య సౌకర్యాలు గూర్చి కరీంనగర్ లో కెంద్ర ఆరోగ్య పథకం ద్వారా %షవశ్రీఅవం౦% సెంటర్ ( ఆరోగ్యం కేం ద్రం ) ఏర్పాటు చేయాలి. కరోనా సమయంలో రైల్వే లో తీర్థయాత్రలు ప్రయాణించే వృద్దులకు టికెట్ రాయితీ ఎత్తివేసి ఇంతవరకు పునరుద్దరణ చేయలేదు.దేశ ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉన్న కూడ పెన్షనర్లు, వృద్దులకు, సీనియర్ సిటిజెన్ ఇచ్చే పెన్షన్స్ రాయతీ తగ్గించు ట ప్రధాని మోడీ మాను కోవాలి వృద్దులు కోపం, శాపం, ఉసురు, గోస ప్రభుత్వం నకు మంచిది కాదని బీజేపీ ప్రభుత్వంను హెచ్చరించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఉప్పల రామేశం, జిల్లా అధ్యక్షులు మంచి కట్ల లక్ష్మి పతి కార్యదర్శి కొండపాక చంద్రమోహన్ రావు, కోశాధికారి యస్వడా చంద్రమౌళి నాయకత్వం వహించారు.

## పూర్వ విద్యార్థుల "అపూర్వ" సమ్మేళనం

### - నగరంలోని వివేకానంద విద్యానికేతన్ లో1996- 97 బ్యాచ్


**సూర్య కరీంనగర్**



విద్యార్థులు 28 సంవత్సరాల తర్వాత "స్నేహితుల దినోత్సవం" పురస్కరిం చుకొని అట్టహాసంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకు న్నారు.వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు, చాలా రోజుల తర్వాత కలిసిన మిత్రులను ఆప్యాయంగా పలకరించుకుంటూ ,వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ కొమరయ్య సౌగాని ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈనాటి వేడుక ఒక మరుపురాని జ్ఞాపకం గా ఉంటుందని విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా పద్మశాలి సంఘం ప్రమాణస్వీకార మహోత్సవం

**సూర్య కరీంనగర్**



మార్కండేయ సాయిబాబా ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో మార్కండేయ నగర్ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులు ఆడేపు సత్యనారాయణ రిటైర్డ్ ఎంపీడీవో , వేముల సత్యనారాయణ ఆర్టీసీ రిటైర్డ్, నల్ల రాజేశం విచ్చేసి అధ్యక్షులుకి సర్టిఫికెట్లు ప్రధానం చేస్తూ , నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందన్నారు. అనంతరం నూతన డివిజన్ అధ్యక్షులు తేళ్ల రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ప్రజాస్వామ్య పద్ధతిలో బ్యాలెట్ తో భారీ మెజార్టీతో గెలిపించిన గౌరవ సభ్యులందరికీ నా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. మార్కండేయ నగర్ డివిజన్ పద్మశాలి సంఘంను కరీంనగర్ జిల్లాలో బలోపేతానికి నా వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని గౌరవ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని అన్నారు .డివిజన్ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులుగా వేముల వెంకటేశం , వొడ్నాల రాజు, ఆడేపు సత్యనారాయణ, సహాయ కార్యదర్శిలుగా దూస రాజశేఖర్ , బొల్లబత్తిని రవీందర్, కోశాధికారిగా బూర్ల ప్రకాష్ , ప్రధాన కార్యదర్శి మధు,గౌరవ అధ్యక్షులు చిందం రాజేశం, వడ్లకొండ రాములు, ముఖ్య సలహాదారులు వాసం సత్యనారాయణ, వేముల రమేష్, మేన ప్రసాద్, గాజర్ల రాజేశం, ప్రచార కార్యదర్శి గడ్డం రమేష్, పడాల శ్రీనివాస్, డైరెక్టర్లు భేతి శివరాజు, వేముల శ్రీనివాస్, సాదుల సదానందం, గాలి రాజయ్య, అంకాలపు రాములు, గాలి సుధాకర్, తేళ్ల తిరుపతి, అడిగొప్పుల కనకయ్య, గాజర్ల రవీందర్,అడిగొప్పుల సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ నగర్ పద్మశాలి సంఘం గౌరవ యువజన సంఘం ప్రతినిధులు, గౌరవ కార్యవర్గ సభ్యులు , మహిళా సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి

**సూర్య, వీణవంక**



ఖరీఫ్ సీజన్ ప్రారంభమై వరి నాట్లు వేస్తున్న సమ యంలో తగినంత యూరియా రైతులకు సరఫరా చేయకపోవడంతో రైతులు పెద్ద ఎత్తున ఆందోళన గురవుతున్నారని, వెంటనే సరిపడా యూరియా అం దుబాటులో ఉంచాలని సిపిఎం పార్టీ మండల కార్య దర్శి పిల్లి రవి యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ క్యూ లైన్ లో నిలబడి ఆధార్ కార్డు జిరాక్స్ ఇస్తేనే ఒక్కో రైతుకు రెండు యూరియా బస్తాలు ఇస్తున్నారని, ఇవి రైతు సేద్యానికి ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. యూరియాతో పాటు ఇతరత్రా రైతుకు ఉపయోగం లేని కాంప్లెక్స్ ఎరువులను అంటగడుతున్నారన్నారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని రైతు సేద్యానికి సరిపడే యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఇదే అదునుగా కొందరు డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని మండిపడ్డారు. అధిక ధరలకు విక్రయిస్తున్న డిస్ట్రిబ్యూటర్ల పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రవి యాదవ్ డిమాండ్ చేశారు.

# నెలకు ఆరు కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- నారాయణపూర్ రిజర్వాయర్ భూసేకరణ నిధులు ఆగస్టు నెలలో మంజూరు
- బనకచర్ల ప్రాజెక్టును అన్ని దశలలో అడ్డుకుంటాం
- నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి ఉత్తమ్
- పాల్గొన్న మంత్రులు తుమ్మల,పొన్నం



**సూర్య రామడుగు**

3 కోట్ల 17 లక్షల మంది ప్రజలకు నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రామడుగు మండలంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగే శ్వర రావు, బీసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నారా యణ పూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణానికి భూ సేకరణ చేసేందుకు అవసరమైన నిధులను ఆగస్టు నెలలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చా రు. గోదావరి నది జిల్లాలో చొప్పదండి నియోజకవర్గానికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణ నీటి హక్కు లను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుందని ఏపి మంత్రి నారా లోకేష్ ప్రకటించారని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి తాను బనకచర్ల ప్రాజెక్టు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మిగులు జలాల పై తెలంగాణ రాష్ట్రానికి ఉన్న వాటా ముందుగా తేలాలని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు పై గోదావరి వాటర్ మేనేజ్మెంట్ బోర్డు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ అభ్యంతరాల మేరకు ఆ ప్రతిపాదనను తిరస్కరించడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో గోదావరి జలాల ట్రిబ్యునల్, ఏపీ పునర్విభజన చట్టం కు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు. దేశంలో 28 రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో 84% జనాభా కు ఉచితంగా సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని అన్నారు. కరీంనగర్ జిల్లాలోని చొప్ప దండి నియోజకవర్గం పరిధిలో 3 మండలాల్లో అదనంగా 5 వేల కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి అదనంగా 12,133 మంది పేదలకు రేషన్ అందిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపి ణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు రాష్ట్ర వ్యాప్తంగా జారీ చేశామని , ప్రస్తుతం 98 లక్షల 58 వేల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి మాట్లాడుతూ పారదర్శకంగా రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ, ఉన్న కార్డులలో కొత్త పేర్లు నమోదు, మార్పులు చెర్పులు కలిపి మొత్తం 78 వేల ప్రజలకు కరీంనగర్ జిల్లాలో అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రామడు గు లో ఉన్న గాయత్రి పంప్ హౌస్ నుంచి నీటి లిఫ్టింగ్ ప్రారంభించి నీరు విడుదల చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. 80 నుంచి 90 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధార పడతారని గతంలో వైయస్సార్ ఎల్లంపల్లి నుంచి పైప్ లైన్ ద్వారా సాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళి కలు రచించి నారాయణ పూర్ రిజర్వాయర్ 90 శాతం పనులు పూర్తి చేశారని అన్నారు. గత పాలకులు పెండింగ్ 10 శాతం పనులు పూర్తి చేయకుండా మరుగున పడేశారని అన్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ కుడి కాల్వ, ఎడమ కాల్వ పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, అదనపు కలెక్టర్ పమేలా సత్పతి మహిళా కమిషన్ రాష్ట్ర చైర్మన్ నేరెళ్ల శారద ఏఎంసీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల తిరుపతి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ పార్టీ సీనియర్ నాయకులు ఊటుకూరు నరేందర్ రెడ్డి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య.

**సూర్య ఎలిగేడు**

సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన తీగల నరేష్ (32) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎలిగేడు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు గత కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిసై ఈనెల 2న సాయంత్రం రోజు ఇలాగే తాగితే ఎలా అని భార్య మందలించగా మనస్థాపానికి గురై అర్ధరాత్రి సమయంలో గడ్డి మందు తాగిననాని తన మామకు చెప్పాడు. వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించి నాప్పటికీ మెరుగైన చికిత్స కోసం ప్రతిమ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య మమత ఇద్దరు కూతుళ్లు అవంతిక, నిషిక ఉన్నారు. కాగా మృతుడు తీగల నరేష్ కళ్ళను సదాశయ ఫౌండేషన్ కు కుటుంబ సభ్యులు దానం చేశారు. దీంతో ఇద్దరు అందులకు చూపునందింకానున్నారని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు



## నరసింహుని దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్

**సూర్య ధర్మపురి**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కూరాకుల జ్యోతి దంపతులు ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీ స్వామివారి అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దేవస్థానం పక్షాన వేద పండితులు, అర్చకులు ఆశీర్వచన అనంతరం దేవస్థానం పక్షాన వారిని శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసచార్యులు, ముఖ్య అర్చకులు రమణయ్య, అర్చకులు నంబి నరసింహమూర్తి, చక్రపాణి, కిరణ్ కుమార్, ధర్మకర్తలు రాపర్తి సాయికిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లించాలని మృతదేహంతో నిరసన

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన శీలం మల్లేష్ గౌడ్ గత నెల 22 న జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామ శివారులో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా మల్లేష్ అపస్మారక స్థితిలోకి వెళ్లి హైదరాబాదు నగరంలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు ప్రమాదానికి కారణమైన వ్యక్తి నష్టపరిహారం చెల్లించి,న్యాయం చేయాలని కోరుతూ రోడ్డుపై నిరసన తెలిపారు.మల్లేశం మృతదేహాన్ని గుల్లపేట తరలించి ప్రమాద కారకులైన వారి ఇంటి ముందు నష్టపరిహారం చెల్లించాలని ధర్నా చేసేందుకు జీపులో వెళ్తుండగా సారంగాపూర్ పోలీసులు కోనాపూర్ కెనాల్ వద్ద అడ్డుకున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో సారంగాపూర్ ఎస్సై గీత సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను గ్రామస్తులను సముదాయించారు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు మృతదేహాన్ని గుల్లపేట తీసుకువెళ్లి వారి ఇంటి ముందు ధర్నా చేయాల్సిందేనని కూర్చోవడంతో సారంగాపూర్ ఎస్సై గీత ప్రమాదానికి కారణం అయిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమం విరమించారు. అనంతరం కుటుంబ సభ్యులు మృతదేహాన్ని వారి ఇంటికి తీసుకువెళ్లి దహన కార్యక్రమం నిర్వహించారు. కాగా మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కాగా అంత్యక్రియల్లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట నాయకులు శేఖర్ గౌడ్,గంగాధర్ గౌడ్,ఆంజనేయులు,పల్లికొండ రవి,లింగారెడ్డి,స్వామి,జనార్దన్ గౌడ్,అరవింద్ గౌడ్,రమణ రావు,రవి,నాయకులు తదితరులు ఉన్నారు.



# అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా...శాంతికి మరో పేరుగా నియోజకవర్గం నిలుపుతా

- అశాంతి కలిగిస్తే పుట్టగతులు ఉండవు - కష్టపడ్డ వారికి పదవులు
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉమ్మడి కమాన్ పూర్ మండలంలోని రామగిరి ఖిల్లాను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసామని,అలాగే మంథని నియోజకవర్గాన్ని శాంతియూత నియోజకవర్గంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడిపిస్తుందని, ఎవరైనా అశాంతికి గురి చేస్తే వారికి పుట్టగతులు ఉండవని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు శనివారం రాత్రి కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభినందన సభ సభ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం ఎవరి చుట్టం కాదు వారి పని వారు చేసుకోబోతుందని ఎవరైనా గ్రామాల్లో అలజడి సృష్టిస్తే వారిని పోలీసులు క్షమించారని అన్నారు. గతం సర్కారు హయాంలో వైనాల రాజును, మద్దెల రాజయ్యను మరో ఎందరినో ఇబ్బందులకు గురి చేసిన దాఖలాలు ఉన్నాయని, ఈ సర్కార్లో ఎవరిని ఇబ్బందుల గురి చేయమని అన్నారు. కష్టపడ్డ వారికే కాంగ్రెస్ లో పదవులు ఉంటాయని ముందే చెప్పామని, దీనికి ఉదాహరణగా కమాన పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వైనాల రాజుకు, అలాగే వైస్ చైర్మన్ గా మద్దెల రాజయ్య తో పాటు డైరెక్టర్ పదవులు ఇవ్వడం జరిగిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల్లో అవకాశం ఇవ్వడం జరుగుతుందని వారిని గుర్తించామని త్వరలోనే శ్రీ ఆది



వరహాస్వామి పాలక మండలిని ప్రకటిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఓటు వేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని అన్నారు. కమాన్ పూర్ నుండి పెంచికలపేట వరకు అలాగే మండల వాగు బ్రిడ్జి పనుల కు ఒక్కో దానికి నాలుగు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. రామగిరి ఖిల్లా దివ్య ఔషధాల మొక్కలకు నిలయంగా మారిందని అన్నారు. కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో అధునాతనమైన మార్కెట్ యార్డ్ తో పాటు మార్కెట్ భవనాన్ని త్వరలోనే నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని అనా న్నరు. కమాన్ పూర్ లో గ్రంథాలయ భవనాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి కమాన్ పూర్ మండలంలో గుండారం రిజర్వాయర్లో టూ టీఎంసీ ఎల్లంపల్లి నుండి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుతం దాన్ని పెంచే యోచన లో ప్రభుత్వం ఉందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులే చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంథని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మాజీ ఎంపీపీ మారుతి, ఏఎంసీ సెక్రెటరీ సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వర్, వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, చొప్పరి సదానందం, నడిపల్లి సూరజ్ రావు, వైనాల వినోద్, డైరెక్టర్లు గుమ్మడి వెంకన్న, అబ్దుల్ రఫీ, గుగులోతు ప్రవీణ్ కుమార్, పుల్లెల సతీష్, ఆరెల్లి శ్రీనివాస్, ముసు గుల నరేందర్ రెడ్డి, జాగిరి సమ్మయ్య, సిద్ధం మురళీకృష్ణ, బి. బుచ్చారావు, గుండా భాస్కర్, సురభి జగన్మోహన్రావుతో పాటు పాల్గొన్నారు.

**- మెమొంటోల్లు అందజేసిన మంత్రి శ్రీధర్ బాబు**

కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి మెమొంటోల్లను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల.శ్రీధర్ బాబు అందజేశారు. వైనాల రాజు ఆధ్వర్యంలో తయారుచేయించిన మెమొంటోలోను ముందుగా దివంగత స్పీకర్ శ్రీపాదరావు మెమొంటోను వైనాల రాజు మంత్రి శ్రీధర్ బాబుకు అందజేశారు. అనంతరం డైరెక్టర్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇతరులకు అందజేయడం జరిగింది.

# రహదారికి భూమి ఇచ్చినందుకు అరెస్టు చేస్తారా?...

**- ఏడాది దాటిన హామీ నెరవేర్చని ఎమ్మెల్యే.. మంత్రుల పర్యటనలో భూ నిర్వాసితుల అరెస్ట్...**

**- అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం...**

**- ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నిస్తున్న భూ నిర్వాసితులు...**

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలో గత ఏడాది క్రితం నూతన బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న కదారి బీరయ్య మొగిలి కనకయ్య అనే రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములను ప్రధాన రహదారి కోసం భూసేకరణలో భూమిని కోల్పోయారు... కానీ ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం మాత్రం నేటికీ బాధితులకు ఇవ్వలేదు.. కానీ గత ఏడాది భారీ వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జి కొట్టుకుపోవడంతో అప్పటికే బ్రిడ్జి మాత్రమే పూర్తయినప్పటికీ బ్రిడ్జికి ఇరువైపులా భూమిని ప్రభుత్వం సేకరించలేదు.. దీంతో ప్రధాన రహదారి బంద్ కావడంతో అప్పటికప్పుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇరువురు భూ నిర్వాసితులను పిలిపించుకొని నష్టపరిహారం తొందరగా ఇప్పిస్తానని హామీ ఇచ్చి ఒప్పించి




రహదారి నిర్మించారు.. కానీ ఆదివారం రామడుగు మండలం షానగర్ గ్రామంలో రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ వ్యవసాయ చేనేత సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మంత్రుల పర్యటన సందర్భంగా భూ నిర్వాసితులైన కనకయ్య బీరయ్యలను రాముడు పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.. ఈ సందర్భంగా భూ నిర్వాసిత రైతులు మాట్లాడుతూ గత ఏడాది క్రితం నిర్మించిన రహదారి కోసం భూమి ఇవ్వటమే నేరమా అని ఎమ్మెల్యే సత్యం ను ప్రశ్నించారు. ఎమ్మెల్యే సత్యం నష్ట పరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చి ఏడాది గడిచినప్పటికీ నేటికీ పరిహారం ఇవ్వకుండా మంత్రుల పర్యటన సందర్భంగా మేము ఎక్కడ నిలదీస్తామోనని మమ్మల్ని అరెస్టు చేయడం సమంజసమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేశామని పత్రికల్లో వార్తలు రాయించుకున్నారే తప్ప నేటికీ డబ్బులు ఇవ్వకుండా జిల్లా కలెక్టర్ వద్దకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## జానపదుల కలబోత పున్నమి పూత

**- ప్రముఖ పాత్రికేయులు నగునూరి శేఖర్**

**సూర్య కరీంనగర్**



బొల్లం బాలకృష్ణ రచించిన "పున్నమి పూత" అక్షరాల జానపదుల జీవన కలబోత అని ప్రముఖ పాత్రికేయులు, రచయిత నగునూరి శేఖర్ అన్నారు. తెలంగాణ రచయితల వేదిక (తెరవే) కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఫిలిం భవన్లో ఉదయం జరిగిన బొల్లం బాలకృష్ణ రచన పున్నమి పూత కవితా సంపుటిని ఆవిష్కరించి, ఆయన మాట్లాడారు. వెన్నెల వెలుగుల్ని సమాజానికి అంతట పరివ్యాప్తం చేయడానికి కవి ఆరాటపడుతున్నాడని శేఖర్ అభిప్రాయపడ్డారు. జిల్లా అధ్యక్షుడు సి వి కుమార్ పుస్తకావిష్కరణ సభకు అధ్యక్షత వహించారు.మెరుగు ప్రవీణ్ పుస్తక పరిచయం చేశారు . బాల్య జ్ఞాపకాలకు సామాజిక స్పృహను మేళవించి కవి బాలకృష్ణ పున్నమి పూత కవిత్వాన్ని అల్లినాడని అసోసియేట్ ప్రొఫెసర్ బూర్ల వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ ఇంటి భాషలో కవిత్వాన్ని అద్భుతంగా పలికిస్తూ, పాటలు రాయడంలోనూ బాలకృష్ణ అడుగులు వేస్తున్నాడని ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కే.భాగ్యరెడ్డి, డాక్టర్ సి.హెచ్. విజయకుమార్, దామరకుంట శంకరయ్య తదితరులు మాట్లాడారు. కార్యక్రమానికి ప్రచార కార్యదర్శి గుండు రమణయ్య వందన సమర్పణ చేశారు.పుస్తకావిష్కరణ అనంతరం కవి బాలకృష్ణ తన తల్లి లక్ష్మికి 'పున్నమి పూత' పుస్తకాన్ని అంకితం ఇచ్చారు. తన తండ్రి బొల్లం ముత్తయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. పోలీసు శాఖకు చెందిన రామంచ తిరుపతి సభికులను అలరించారు. ఈ కార్యక్రమంలో కవులు నడిమెట్ల రామయ్య, విలాసాగరం రవీందర్, తోట నిర్మల రాణి, పెనుగొండ బసవేశ్వర్, జనగాని యుగంధర్, మేడి చంద్రయ్య, కాడె శంకరయ్య, మమత వేణు, ఎండి ఖలీద్, ఇటిక్యాల రాము, మోర అనిల్ కుమార్, మర్రి మహేందర్, పెద్దిరాజు సత్యనారాయణ రాజు, గజ్జల కిషోర్, శనిగరం రవి, బొల్లం కనకయ్య, కొండ స్వరూప రాణి తదితరులు కవిని శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో అభినందించారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



హోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ రోజు సంస్థ కార్యాలయంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో స్నేహానికంటే మించినటువంటి రిలేషన్షిప్ మరొకటి లేదని. అన్నదమ్ముల మధ్యనైనా పరి పొచలు రావొచ్చేమో కానీ స్నేహితుల మధ్య ఎలాంటి సందర్భంలో కూడా అలా జరుగదు అని. ఈరోజు కేక్ కట్ చేసి , ఫ్రెండ్స్ అందరికీ కూడా ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధనపురి సాగర్, రాఘవేంద్ర,ముని గోపాల్ ,శంకర్ , రహీం పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ స్కూల్‌లో స్నేహితుల దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**

అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్నేహితులు జీవితానికి శక్తి నిచ్చే వెలకట్టలేని బంధమని, సమాజ అభివృద్ధికి స్నేహబంధాలు కీలకమని పేర్కొన్నారు. కుల, మతాలకు అతీతంగా స్నేహాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డికి ఫ్రెండ్షిప్ రాఖీలను కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు "స్నేహితుడా ఓ స్నేహితుడా" నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గల్లీ యువ న్యాయవాది డిల్లీ న్యాయవాదుల సదస్సులో

**- గల్లీ బిడ్డడు యువ న్యాయవాది రాజ్యాంగ సవాళ్ళు**

**అభిప్రాయం తెలిపిన కడగండ్ల తిరుపతి**

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం గొల్లపల్లి గ్రామ ప్రజలు గర్వంగా తలెత్తుకొని చెప్పుకునే సంఘటనే ఇది మండలం ఒక్క సాధారణ కుటుంబంలో పుట్టిన ఓ గల్లీ లోని యువకుడు,యువ న్యాయవాది కడగండ్ల తిరుపతి డిల్లీ లో నిర్వహించిన సదస్సులో ప్రెజెంటేషన్ గొప్ప అవకాశం అని,రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళు ,,దృక్పథం,సవాళ్లు అనే అంశం పై శనివారం ఢిల్లీ లో నిర్వహించిన విజ్ఞాన్ భవన్ లో నిర్వహించిన న్యాయవాదుల సదస్సులో ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన యువ అడ్వకేట్ కడగండ్ల తిరుపతికి అరుదైన అవకాశం దక్కింది. ఢిల్లీ కి చేరుకున్న అడ్వకేట్ తిరుపతి ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లోని న్యాయవాదుల సదస్సులో పాల్గొని తన అభిప్రాయాలను వివరించారు.రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్ల పై,రాజ్యాంగం దృక్పథం ,పరిష్కారాల కు తనవంతు సూచనలు ,సలహాలు వినిపించాడు గల్లీ బిడ్డ, జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ నేతలు,అనేక మంది సీనియర్ న్యాయవాదులు,సీనియర్ రాజకీయ నేతల ముందు తాను మాట్లాడే అవకాశం దక్కించుకున్న యువ అడ్వకేట్ కడగండ్ల తిరుపతిని మండల వాసులు అందించారు.

## పరిసరాల పరిశుభ్రత లేకపోతే వ్యాధులు ప్రబలుతాయి

**- డాక్టర్ స్నిగ్ధ**

**సూర్య, హుజురాబాద్**




మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే లార్వా పెరిగి వ్యాధులు ప్రబలుతాయని, ప్రతి ఒక్కరు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పల్లె దవఖాన డాక్టర్ స్నిగ్ధ అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ శివారులోని పల్లెలో మిడిదొడ్డి సమ్మయ్య అనే వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ రావడంతో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీలోని పలువురికి పరీక్షలు నిర్వహించారు. డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి అనుమానం ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలని సూచించారు. దోమలు ప్రబలకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పలుచోట్ల యాంటీ లార్వా స్ప్రే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ పి.హెచ్.సి హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ సత్యం, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో మ్యూజిక్, డాన్స్ ఫెస్టివల్

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఓపెన్ స్లాబ్ లో ఈరోజు -శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో "శ్రావణమాస శివపాద నృత్యనీరాజనం - 2025" నృత్య-సంగీత ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర సందర్భంలో, వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన అతిరథ మహారథ నాట్య గురువులు, కళాకారులు, తల్లిదండ్రులు, మరియు బాల కళాకారులు అలంకార ప్రదక్షిణ చేసి శ్రీవారి పాదాలకు నృత్యార్చన చేశారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి రాధా బాయి హాజరై, కళాకారులను సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాదిలా, ఈసారి కూడా శ్రావణమాసం సందర్భంగా నిర్వహించే ఈ కళా యజ్ఞం భక్తులు, కళాప్రేమికులు, సందర్శకుల సమక్షంలో విశేషంగా ఆకర్షణగా నిలిచింది.

## ప్రైవేట్ పాఠశాలల బంద్ ను వెనక్కితీసుకోవాలి

**- బంద్ చేసిన పాఠశాలలపై కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తాం**

**- బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్**

**సూర్య, వేములవాడ**

ప్రైవేట్ పాఠశాలల బంద్ ను వెనక్కితీసుకోవాలని బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలో పత్రిక విలేకరులతో బి ఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సంఘం పర్మిషన్ లేకుండా నడుస్తున్న పాఠశాలను బంద్ చేయాలని, పర్మిషన్ వున్న పాఠశాలలు బంద్ కు పిలుపు నివ్వడం సరైన నిర్ణయం కాదని అన్నారు. ఈ విధంగా బంద్ చేస్తే విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేయడం సరైంది కాదని, మొదటి అసర్మెంట్ పరీక్షలు జరిగే సమయంలో ఇలాంటి బంద్ ఏంటని వారు ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పాఠశాల యజమాన్యం ఆలోచించాలని, ఒకవేళ వారు నిరసన తెలుపాలంటే పాఠశాలను బందు చేయకుండా పాఠశాల వద్ద నిరసన కార్యక్రమం చేయాలన్నారు. అనుమతులేని పాఠశాలల వివరాలను టిఆర్ఎస్వి మద్దతుతో స్థానిక విద్యాధికారికి ఇంతకుముందే ఫిర్యాదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు కాయా కష్టం చేసి వేలాది ఫీజులు కడుతూ పిల్లల భవిష్యత్తు బాగుండాలని పాఠశాలకు పంపిస్తే, ఈ విధంగా బంద్ ల పేరుతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును పరిస్థితి ఏంటన్నారు. ఈ బందును వెంటనే వెనక్కి తీసుకోకపోతే టిఆర్ఎస్వి పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ మీట్ లో నాయకులు తుమ్మల దిలీప్, మహమ్మద్ పర్వేజ్, లింగం రాకేష్, శివ లు ఉన్నారు.



# జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి టి యు డబ్ల్యు జే జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి పూల మాలలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. దేశానికి అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. ఈ సందర్బంగా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం అవుతున్నారు అంటే అంబేద్కర్ చేసిన కృషి ద్వారానే సాధ్యమైందని అన్నారు. వారి జీవితాన్ని త్యాగం చేసి అణగారిన, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి రాజ్యాంగ బద్దంగా సాధించి చట్టరూపంలో కార్యరూపం సాధించుటకు అహర్నిశలు పాటుపడ్డారు. ఆనాటి కాలంలో అంబేద్కర్ ఎదురుకున్న సంఘటనలను భవిష్యత్ తరాలకు మళ్ళీ రావద్దని రిజర్వేషన్స్ అనే రక్షణను, రాజ్య పదవులను రిజర్వేషన్స్ ప్రకారం కేటాయించి అందులో వారే పోటీ చేసి పరిపాలనలో భాగస్వామ్యం అయ్యేలా ఆలోచన చేసిన వారి మేధస్సు ఎలా సాధ్యమైందో అశ్చర్యం వేస్తుందన్నారు. విదేశాలకు వెళ్లి న్యాయశాస్త్రంలో పట్టాపొంది అట్టి జ్ఞానంతో దేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పని చేసిన ఆయన సేవలు అనిర్వచనీయం అన్నారు. దూరదృష్టి వల్లనే ఈ రోజు బడుగు, బలహీన వర్గాలు పార్లమెంట్, శాసనసభ్యులు కాగలుగుతున్నారు అని స్మరించారు. ఇలాంటి కార్యక్రమం లో తమని భాగస్వామ్యం చేసినందుకు అభినందనలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారి మాట్లాడుతూ... ఆనాటి సమాజంలో అంటరాని కులంగా పాటించబడిన మహర్ కులం లో జన్మించిన అంబేద్కర్ కేవలం చదువు ద్వారానే ప్రపంచ మేధావిగా గుర్తించబడ్డారని కొనియాడారు. విజ్ఞానం వల్లనే అంటరానితనం అనే జాడ్యం రూపుమాపుతుందని విశ్వసించి ఆచరణలో చూపారు. దేశంలో మొట్ట మొదటి డాక్టరేట్ పొందిన వ్యక్తి. వారిలా అనేక డిగ్రీలు పొందిన వారు ప్రపంచంలో ఎవరు లేరని అందుకే ఐక్యరాజ్యసమితి ప్రపంచ మేధావి అని ప్రశంస అందించింది అన్నారు. ప్రపంచంలో అగ్రరాజ్యం గా చెప్పుకునే అమెరికా వాళ్ళ స్వాతంత్ర%శీ% రాగానే మహిళలకు ఓటు హక్కు ఇవ్వలేదు. భారతదేశ స్వతంత్రం సిద్ధించగానే దేశంలో ఉన్న మహిళలకు ఓటుహక్కు ఉండాలని పోరాడి రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచారు. అయన జీవిత కాలం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, హక్కుల కోసమే పోరాడరని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను భవితరాలకు అందించు కార్యక్రమం లో అన్ని రకాలుగా తమ అసోసియేషన్ సహకారం అందిస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నిర్వాహకులు నల్ల శ్యామ్, మద్దెలనారాయణ, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేనేని రవిందర్ రావు, టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి సిరిసిల్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రాజకుమార్, వేణుగోపాల్, కాయితి శ్రీనివాస్, ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి, తక్కళ్ళ దేవయ్య ఎడిటర్ మట్టిపూలు, బొల్లం ప్రభాకర్, దాసరి లచ్చయ్య, కంటె అంజయ్య, దాసండ్ల కమలాకర్,జవ్వాజి శంకర్, చెటపెల్లి రాజనర్సు,నర్ర రాజేందర్, బుయ్య శాంతయ్య, మూగల జలందర్, బత్తుల రాజేందర్, శ్రీపతి మనోహర్, గుంటూరు నారాయణరెడ్డి,సుద్దాల జలాదిశ్వర్ ,అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గ అంతర్జాతీయతను చాటుదాం

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ**

**సూర్య సిరిసిల్ల టౌన్**



సోషలిస్టు క్యూబా దేశంపై 65 సంవత్సరాలుగా ఆంక్షలు నిర్భంధాలకు గురి చేస్తున్న అమెరికాకు వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు అండగా ఉన్నామంటూ సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుండి 10 తేదీ వరకు సంఘీభావం కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరిగింది. అందులో భాగంగా ఆదివారం సిరిసిల్లలోని కామ్రేడ్ అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్ లో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కోటి 15 లక్షల జనాభా కలిగి విప్లవ యోధులు ఫైడల్ క్యాస్ట్రో, చేగువేరా లాంటి విప్లవ యోధుల సాయిధ పోరాటంతో 1959లో క్యూబా సోషలిస్టు దేశంగా అవతరించిందని అప్పటినుండి అమెరికా క్యూబా దేశంపై ఆర్థిక,వ్యాపార,వాణిజ్య పరంగా ఆంక్షలు,నిర్బంధాలను ప్రయోగిస్తుందని క్యూబా అతి చిన్న దేశం అయినప్పటికీ ప్రపంచంలోనే వైద్యరంగంలో అత్యధిక నిష్పత్తిలో డాక్టర్లు కలిగి ఉన్నటువంటి దేశమని అమెరికా ఎన్ని నిర్బంధాలు పెట్టినప్పటికీ ప్రపంచంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు,కరోనా మహమ్మారి లాంటి సమయంలో అనేక దేశాలకు వైద్యులను పంపి ప్రజల పట్ల సోషలిస్టు దేశానికి ఉన్న ప్రేమను చూపించిందని అన్నారు. క్యూబా దేశానికి అండగా నిలవడంలో భాగంగా నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా అనే సంస్థ ఆధ్వర్యంలో క్యూబా విప్లవ సారథి కామ్రేడ్ ఫైనల్ కాస్ట్రో శత జయంతి,క్యూబా విప్లవ 66వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్థికంగా తోడ్పాటును అందించడంలో సిఐటియు భాగస్వామిగా ఉన్నదని,అందుకు సంఘీభావంగా కార్మిక వర్గం, మేధావులు,ప్రజాస్వామ్యవాదులు,సోషలిస్టులు తమ వంతు ఆర్థిక సహకారం అందించి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థిక తోడ్పాటు అందించేవారు మీ మండలాలలోని సిఐటియు నాయకత్వానికి లేదా ఈ నెంబర్ 9705084886 కు ఆన్లైన్ ద్వారా పంపించి సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు గురజాల శ్రీధర్,అన్నదాస్ గణేష్,నాయకులు గడ్డం రాజశేఖర్,బింగి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జెండా ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణను సిరిసిల్ల పట్టణం 20వ వార్డులో చొక్కి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణంలో ప్రజల మన్ననలను పొందుతూ బిజెపియే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. సిరిసిల్ల పట్టణంలో ప్రతి వార్డులో జెండా ఆవిష్కరణలు చేపడతామని తెలిపారు. బిఆర్ఎస్,కాంగ్రెస్ పాలనలో అన్యాయాలు, అక్రమాలు,ప్రజల జీవితాల్లో నిరాశను నింపాయని భవిష్యత్తులో బీజేపీకే అవకాశంగా మారాయని తెలిపారు. సిరిసిల్లలో ప్రజలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని కనీసం వెయ్యి రూపాయలు పుట్టలేని పరిస్థితి ఉందని, దీనికి కారణం కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన వైఫల్యమే కారణమని అన్నారు. ఎంపీ బండి సంజయ్ అనునిత్యం ప్రజలకు అందుబాటు లో ఉంటున్నాడని, ఎమ్మెల్యే కేటీఆర్ సిరిసిల్ల ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం సిగ్గుచేటని అన్నారు. ముఖ్యమంత్రి పథకాల అమలుకు నిధులు లేవంటూనే ఇందిరమ్మ ఇడ్ల పథకాన్ని ప్రవేశపెట్టారు. అట్టి పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటా ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆడెపు రవీందర్,పార్టీ రాష్ట్ర,జిల్లా, పట్టణ,బూత్ స్థాయి నాయకులు,మహిళా మోర్చా నాయకురాళ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్ లతో కాంగ్రెస్ నిరంకుశ పాలన

**సూర్య, చొప్పదండి**

నీళ్లు విడుదల చేయమని అడిగితే అరెస్టు చేయడం బాధాకరం అని నియోజకవర్గం యువజన విభాగం ఇంచార్జి బండారపు అజయ్ కుమార్ అన్నారు. నీళ్లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటే ముందస్తుగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారన్నారని విమర్శించారు. అరెస్ట్ అయిన వారిలో పట్టణ అధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, కొత్తూరు మహేష్, సింగిరెడ్డి వెంకటరమణారెడ్డి, చంటిబాబు, ఉప్పుమల్ల మధు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ఆర్యవైశ్యుల వనభోజనాలు.

**సూర్య ఎలిగేడు**



శ్రావణమాసం ను పురస్కరించుకొని ఆదివారం ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలోని నాగలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహించారు. స్నేహితుల దినోత్సవ సందర్భంగా ఆనందంగా జరుపుకున్నట్లు తెలిపారు. దంపతులు, భక్తులు నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజారి పారువెల్ల అభిషేక్ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆటపాటల తో ఫ్రెండ్షిప్ డే శు భాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా కార్యక్రమంనిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు వెంకట్ నారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ కలిసి ఉంటే ఏదైనా సాధిస్తారని, ఈ వనభోజనాల వేడుకలను ఇంత పెద్ద ఎత్తున ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషం అన్నారు... ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు మంచాల జ్యోతి, జిల్లా నాయకులు కోలేటి రమేష్ తో పాటు సుల్తానాబాద్ పట్టణ మండల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

**సూర్యమల్యాల**



పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమంలో భాగంగా మండలంలోని మానాల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీజెండా ఆవిష్కరించారు సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డిసింగల్ విండో చైర్మన్ తొట్ల చంద్రశేఖర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారపు తిరుపతిముత్యాల నర్సింహారెడ్డి బీసీ సెల్ మండల అధ్యక్షులు దిండు ప్రవీణ్ కుమార్ నాయకులుగుర్రం వెంకన్న మల్లయ్య మరాటి బుచ్చిరెడ్డి శంకర్ గౌడ్ల లక్ష్మణ్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## కందికట్కూరు పిఎస్ (రైలుబడి)కి ప్రింటర్ వితరణ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలం లోని కందికట్కూరు గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల (రైలు బడి)కి భూర్ల లస్మవ్వ జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు ప్రింటర్ ను రూ.15 వేల విలువ గలది వితరణగా అందజేశారు. ఆమె కుమారుడు కోడలు బూర్ల శంకర్, బూర్ల సుజాత త్రిపాటి, బోర్ల నిక్షిత్ లు ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనువోజు రాజు,మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్, నాయకులు న్యాత అశోక్, కుటుంబ సభ్యులు పాల్గొనగా, వారి సహకారంతో పాఠశాల ఆవరణలో ఉచితవైద్య శిభిరాన్ని నిర్వహించారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతగా దేవుని చిత్రపటం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ప్రధాన రహదారి ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబుకు శనివారం రాత్రి కల్వచర్ల సంతాన వేణుగోపాలస్వామి చిత్రపటాన్ని ఐఎన్టియుసి సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి యాదవ్, యాదవ సంఘం సభ్యులు అందచేసారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రశాంత్ నగర్,కృష్ణ నగర్ వరకు గ్రామం నుండి రోడ్డు వేయాలని ,కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్ లు, నూతన రోడ్ కి ఇరువైపుల నూతన కరెంట్ స్తంభాలను వేయాలని, డ్రైనేజ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని మాజీ జడ్పీటీసీ గంటవెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో కోరగా సానుకూలంగా ఆయన స్పందించారు.

# తండ్రి బాటలో పురిటి గడ్డ రుణాన్ని తీర్చుకుంటున్న తనయుడు

**సూర్య సిరిసిల్ల టౌన్ 04**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఒకప్పటి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నేడు కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలగా అందరికీ సుపరిచితం.తాను చదివిన పాఠశాలకు భారీ మొత్తంలో ఆర్థిక సహాయాన్ని అందించిన కుసుమ రామయ్య పెద్ద కుమారుడు కుసుమ మల్లేశం తండ్రి బాటలో తాను సైతం తన పురిటి గడ్డ రుణాన్ని తీర్చుకోవలని సంకల్పించారు.ప్రభుత్వ ఉద్యోగిగా ఏఈ గా పదవి విరమణ పొందిన మల్లేశం తనకొచ్చిన పెన్షన్ లో కొంత మొత్తాన్ని సిరిసిల్లలోని తాను ఎంచుకున్న ప్రభుత్వ విద్యా సంస్థలలో ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ప్రతి ఏటా పారితోషికంగా విద్యాలయాలలో టాపర్స్ గా



నిలిచే వారికి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.సిరిసిల్లలో ఉన్న విద్యాలయాలలో ప్రతి ఏటా పది,పాలిటెక్నిక్ సివిల్ విద్యార్థులలో టాపర్స్ కి నగదు పారితోషికాలు ఇవ్వడానికి శాశ్వత ఏర్పాటుతో ముందుకు వచ్చారు.దీనిలో భాగంగా తాను చదివిన 1956లో టెన్త్ టాపర్ గా నిలిచిన సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పేరిట యూనియన్ బ్యాంకులో లక్షన్నర రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేశారు.దీనిపై వచ్చే వడ్డీని టాపర్స్ కి నగదు పురస్కారంగా అందజేస్తారు.తాను హైదరాబాద్ మింట్ కాంపౌండ్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ విభాగంలో విద్య అభ్యసించగా తను పుట్టి పెరిగిన సిరిసిల్లలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు ఒక లక్షన్నర రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేశారు.ప్రతి ఏటా సివిల్ టాపర్ కి నగదు పురస్కారం అందజేసే విధంగా ఏర్పాటు చేశారు. సిరిసిల్ల యూనియన్ బ్యాంకులో ఈ మేరకు చేసిన డిపాజిట్ పత్రాలను సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కు విశ్రాంత ఉద్యోగి కుసుమ మల్లేశం స్వయంగా అందజేశారు.

## సింగరేణిలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి అధికంగా నిర్వహించాలి

**- బీసీ ఉద్యోగుల వినతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఈ నెల 6న(బుధవారం) ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా సింగరేణిలో అధికారికంగా అన్ని గనులు, డిపార్ట్మెంట్ లలో జయంతి ఉత్సవాలు జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి బీసీ ఉద్యోగులు, బీసీ, ఓబీసీ అసోసియేషన్ నాయకులు తదితరులు కోరారు. ఈ మేరకు అడ్రియాల జీఎం కొలిపాక నాగేశ్వరరావుకు, ఆర్జీ-3 ఎస్.ఓ.టూ. జీఎం రామ్మోహన్ కు వినతి పత్రం అందచేశారు. మెమోరాండం స్వీకరించిన అధికారులు సానుకూలంగా స్పందించి పై అధికారులతోటి చర్చించి అనుకూలంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ అధికారులు ఎస్.ఓ.టూ. జీఎం బండి సత్యనారాయణ, పర్సనల్ ఆఫీసర్ వడ్లకొండ.సునీల్ ప్రసాద్,పి.రాజేశం, బిసి అసోసియేషన్ అర్జీ-3%ఽ% ఏపీఏ వైస్ ప్రెసిడెంట్ కనవేన. ఐలయ్య, ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ మధుసూదన్, ఏరియా సెక్రెటరీ నాగెల్లి సాంబయ్య, ఏరియా సలహాదారు కోల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బత్తుల రమేష్, నాయకులు రామ్ చందర్, రవికుమార్, స్వామి, వేణు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ ట్రేస్ చేసి బాధితునికి అందించిన రూరల్ పోలీసులు

**సూర్య కరీంనగర్**



నేరెల్లకు చెందిన ఎం. విజయ్ కుమార్ తీగలగుట్టపల్లి వద్ద తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ ఘటనపై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయగా, పోలీసులు వేగంగా స్పందించారు.%జజు×=% టెక్నాలజీ ద్వారా ఫోన్‌ను ట్రేస్ చేసిన పోలీసులు, అది మెదక్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. తగిన సమాచారంతో ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో మళ్లీ బాధితుడికి అప్పగించారు.ఈ కార్యక్రమంలో మొబైల్ ట్రేసింగ్‌లో కీలకంగా పనిచేసిన కానిస్టేబుల్ విశ్వతేజ్‌ను రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## గాయత్రి పంపు హౌస్ నుండి వరదకాలువకు నీటి విడుదల

**సూర్య గంగాధర**



వర్షాలు అనుకున్న స్థాయిలో పడక పోవడం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న తరుణంలో చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్ వద్ద అధికారులు నీటిని విడుదల చేశారు. వరద కాలువ నుండి మిడ్ మానేరుకు చేరుతుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గం లో ఇంచు భూమిని కూడా ఎండనివ్వమని, చివరి మడి వరకు సాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు తమ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సకాలంలో సాగునీటిని విడుదల చేయించ్చారని అన్నారు. కాగా నీరు లేక పంట పొలాలకు నీరు అందించాలని ప్రతి పక్ష బిఆరెస్ నాయకులు ధర్నా చేస్తామని హెచ్చరిక నేపథ్యంలో కాంగ్రెస్ దిగొచ్చి నీటి విడుదల చేశారంటూ తద్దైనా శైలిలో చెప్పుకోస్తున్నారు. ఏది ఏమైనా రైతుల పంటలకు ఉపశమనం కలుతుందని అంటున్నారు.

## సంఘం నుంచి తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లిస్తేనే సంఘాల అభివృద్ధి

**సూర్య - మానకొండూర్ :**



మండలంలోని గట్టుదుద్దేనపల్లి సహకార సంఘం నూతన భవనాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్రావు, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సహకార సంఘాలను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతుల పైన ఉందన్నారు. సంఘం నుంచి తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లిస్తేనే సంఘాలు అభివృద్ధిలో కొనసాగుతాయని అన్నారు. సంఘానికి రాష్ట్రంలో మంచి గుర్తింపు ఉందని దాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత రైతులపై ఉందన్నారు. పాలకవర్గం కృషి ఫలితంగానే సంఘం దినదినాభివృద్ధి చెందుతుం దన్నారు. సింగిల్ విండోలలో నామిటెడ్ పదవులను కేటాయించేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రోడ్డు విస్తరణలో బాగంగా సంఘం భవనాన్ని కోల్పోవడం జ రిగిందని రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చొరువ తీసుకొని సంఘాభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. 2006 నుంచి ఉమ్మడి జిల్లాలోని సహకార సంఘాల అభివృద్ధికి కొండూరి రవీందర్ రావు కృషి అభినందనీయమన్నారు. అంతకు ముందు సంఘం భవనంతో పాటు బ్యాంకు, సింగిల్ విండో వ్యవస్థాపక అధ్యక్షులు అనభేరి వెంకటరమణరావు విగ్రహన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు, సింగిల్ విండో అధ్యక్షులు అనభేరి రాధాకిషన్ రావు, ఏఎంసీ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**- కరీంనగర్ మాజీ మేయర్:యాదగిరి సునీల్ రావు**

**సూర్య - మానకొండూర్:**

మండలంలోని గంగిపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి బిజెపి మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు గారు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. బిజెపి తోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని తెలియజేశారు. నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరిందని తెలియజేశారు. అనంతరం గంగిపల్లిలోని పోలింగ్ బూత్ కమిటీలను పరిశీలించారు. అనంతరం రామాలయం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యులు రంగు భాస్కరాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతి రాజు, బండ రాజిరెడ్డి, రధారపు సాగర్, బుర్ర సంపత్, ఆకుల మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేవీకే శాస్త్రవేత్తకు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పురస్కారం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ సాత్నకోత్సవమును యూని వర్సిటీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని కృషి విజ్ఞాన కేంద్రం(రామగిరి ఖిల్లా)లో పనిచేస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్త డా. తాటికొండ వినోద్ కుమార్ కు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, భారత వ్యవసాయ పరిశోధనా న్యూఢిల్లీ డైరెక్టర్ జనరల్, డాక్టర్ మంజీత్ లాల్ జెట్, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్డస్ జానయ్య చేతుల మీదుగా డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా అందుకున్నారు. మార్కెట్ ఆధారిత వ్యవసాయం, పంటల సాగు అనే అంశం మీద పరిశోధన నిర్వహించి నందుకు గాను వారు ఈ పురస్కార%శీ% అందుకోవడం జరిగింది.

## మొక్కలతో స్నేహం చేస్తే సమాజానికి, భవిష్యత్ తరాలకు ఉపయోగం

**- మేకల మారుతి యాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా సెంటినరీకాలనీ లో గౌడ సత్తయ్య సహకారంతో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఓ సీప-2 లో పనిచేసిన పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్తయ్య ఇప్పటికె మార్కెట్ లో అనేక చెట్లు నాటడమే గార్డ్ కూడా ఏర్పాటుచేసి, రోజు తనే స్వయంగా నీళ్లు పోస్తూన్నాడు. వాటి రక్షణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న సత్తన్న సింగరేణి యువ బలగం తరఫున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు బుడిగే క్రాంతి, గౌడ సత్తయ్య, కోమకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో డివైడర్ ధ్వంసం

**సూర్య, చొప్పదండి**




చొప్పదండి పట్టణంలో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగా నిర్మించిన డివైడర్ను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టారు.కేడీసీసీ బ్యాంక్ ఎదురుగా సుమారు మీటర్ మేర డివైడర్ ను పగలగొట్టారు. 33 కోట్ల రూపాయలతో నిర్మాణం చేస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులకు ఆటంకం కలిగించే విధంగా డివైడర్ను పగలగొట్టడం దారుణం అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్థి ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజును ద్రుష్టికి తీసుకెళ్లగా డివైడర్ పగలగొట్టిన వ్యక్తులను గుర్తించి వారిపై తగిన చర్య తీసుకుంటామని అన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన పాలక మండలి పదవీ ప్రమాణ స్వీకారం స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి స్వామి ఆలయంలో ఆదివారం రోజున మండల విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా సీపెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శిగా నాగసముద్రాల శ్రీనివాస్, కోశాధికారిగా మడుప మనోహర్, ఉపాధ్యక్షుడిగా సింహరాజు సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవాధ్యక్షుడిగా ఎర్రోజు వెంకటాచారి మరియు ఎండపల్లి మండలం లోని పలు గ్రామాల నుంచి పలువురు సలహాదారులుగా ఎన్నికయ్యారు.



# అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలు

## - బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్

**సూర్య,వేములవాడ**

వేములవాడ పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యరంలో మీడియా సమావేశం నిర్వహించారు. నిరుపేదల పెన్నిధి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు 144 ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తే బిఆర్ఎస్ నాయకులకు కండ్లు మండుతున్నట్లు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటలను కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అని, బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడదామంటే చూస్తూ ఊరుకునే వారు ఎవరూ లేరని హెచ్చరించారు. 144 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేయడం జరిగింది, రెండవ విడత 600 పైచిలుకు, మూడవ విడత మిగతా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని, మున్సిపల్ వివిధ దరఖాస్తులు పరిశీలిస్తే సుమారు 2000 పై చిలుకు లబ్ధిదారులకు ఇల్లు లేవని తెలిసిందన్నారు. అందరికీ తప్పకుండా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాల లో మీ ప్రభుత్వ హయాంలో ఇల్లు ఇచ్చి ఉంటే నేడు ఇంతమంది లబ్ధిదారులు ఉండేవారు కాదు కదా అని గుర్తు చేశారు.



పార్టీలకు అతీతంగా రోజున పట్టాలు అందజేయడం జరిగిందని, నిరుపేదలకు ఇల్లు లేని వారికి అడుగుజాడ లేని వారికి పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలలో ప్రతి పథకంలో మీరు ఎంత దోచుకున్నారో ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. దళిత బంధు బీసీ బందు పేరున దోచుకొని సగం సగం పైసలు పంచుకున్న మాట వాస్తవం కాదా అన్నారు. టిఆర్ఎస్ వారు మాట్లాడిన మాటలు ఇండ్లు తీసుకున్న లబ్ధిదారులు వింటే వీళ్ళని వారే పరుగెత్తిచి కొడతారనారు. 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి మేము 18 నెలల్లో చేసిన అభివృద్ధిపై రాజన్న గుడి వద్ద చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మా నాయకుడు కాలికి బట్ట కట్టుకొని నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని తిరిగి అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నారని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూస్తూ ఊరుకోలేక కళ్ళు మండి కడుపు ఉబ్బి కేవలం వల్ల ఉనికి కోసమే మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ వారు అధికారం కూల్పోయిన బాధలో ఉనికిని కోల్పోయి మతిభ్రమించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ప్రజలు పట్టించుకోవడం లేదని వాట్సాప్ లో ఉండే ప్రయత్నం చేస్తున్నారని, గత పది సంవత్సరాల లో లబ్ధిదారులు చెప్పులు అరిగేలా తిరిగినా కానీ ఒక్క ఇల్లు కట్టించిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమురయ్య, బింగి మహేష్, తూము మధు, పుల్కం రాజు, ఇప్ప పుల అజయ్, నామాల లక్ష్మీరాజుఓ, కట్కూరి శ్రీనివాస్, నాగుల విష్ణు, అన్నారం శ్రీనివాస్, వంగల శ్రీనివాస్, సిరిగిరి శ్రీకాంత్, కోయల్ కర్ మస్తాన్, కోలాకాని రాజు, కొక్కుల బాలు, అక్కనపల్లి నరేష్, తదితరులు ఉన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

**సూర్య, జగిత్యాల:**



జగిత్యాల జిల్లాకు చెందిన ఎనమిది మంది లబ్బిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 1,60,000/- రూపాయలు విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ,మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు, వొళ్ళెం మల్లేశం, అల్లాల ఆనంద్ రావు,వొళ్ళాల గంగాధర్, దయ్యాల మల్లారెడ్డి, కోరుకంటి రాము, కుడిక్యాల సర్వేశ్వర్ ,తేలు రాజు,ఆరవెల్లి లక్మన్,గంగిపెల్లి వేణుమాధవ్, తుమ్మ గంగాధర్,గంగిపెల్లి శేకర్,నీలి ప్రతాప్,గంగిపెల్లి పవన్ కుమార్,గాజుల శ్రీనివాస్, అజ్ఘర్, చెట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూత్ కమిటి ఎంపిక

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండల తుమ్మనపల్లి గ్రామ అంబేద్కర్ యూత్ కమిటి ఆదివారం ఎంపికైంది. అధ్యక్షుడిగా మిడిదొడ్డి అరుణ్, ఉపాధ్యక్షులు గా మిడిదొడ్డి అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఆరపెల్లి పవన్, గౌరవ అధ్యక్షులు మిడిదొడ్డి రాజు, క్యాషియర్ గా అజయ్, శ్రీకాంత్, విజయ్, సహాయ కార్యదర్శిగా అభినయ్, గౌరవ సభ్యులుగా శంకర్, అరుణ్, సిద్ధు తదితరులు ఎంపికయ్యారు.

# గల్ఫ్ లో చిక్కుకున్న రామగుండం ముస్లిం మహిళ క్షేమంగా ఇంటికి

## - కేటీఆర్ సహకారం లేకపోతే స్వదేశానికి వచ్చేదాన్ని కాదు

## - భావోద్వేగంతో కేటీఆర్‌కు రాఖీ కట్టిన బాధితురాలు

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నియోజకవర్గంలో ఉపాధి దొరకక బతుకుతెరువు కోసం ఓ ముస్లిం మహిళ గల్ఫ్ కు వెళ్లి అక్కడ ఇబ్బందులు పడుతుండడంతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యళ్ల హరీష్ రెడ్డి వెంటనే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లి బాధిత మహిళ క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చేలా కృషి చేశారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బాధిత మహిళ కేటీఆర్ ను కలిసి కేటీఆర్ సహకారం లేకపోతే స్వదేశానికి వచ్చేదాన్ని కాదని కంటతడి పెట్టుకొని భావోద్వేగానికి గురయ్యారు. కృతజ్ఞతగా ఆ మహిళ కేటీఆర్‌కు రాఖీ కట్టారు. తాను బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న వ్యళ్ల హరీష్ రెడ్డి వెంటనే స్పందించి సహాయం చేయడానికి తాను ఎన్నటికీ మర్చిపోనని, హరీష్ రెడ్డి కి కృతజ్ఞతలు చెప్పడం చాలా చిన్న విషయమని ఆమె అన్నారు. బాధిత మహిళ వెంట మాజీ కో అప్షన్ మెంబర్ తస్నీమ్ బాను జాహిద్ పాషా, విహెచ్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిగిరి రాము, యాకుబ్ ఉన్నారు.

# మంత్రుల పర్యటనలో పోలీసుల అత్యుత్సాహం

**సూర్య రామడుగు**



రామడుగు మండలం షానగర్ గ్రామంలో ఆదివారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ కార్యక్రమం జరుగుతున్నంత సేపు రామడుగు పోలీసులు ప్రజలపై అత్యుత్సాహం చూపించారు. రామడుగు మండల కేంద్రంలోని గాయత్రి కెనాల్ ప్రధాన రహదారి బ్రిడ్జి వద్ద మంత్రులు తిరిగి లక్ష్మీపూర్ లోని గాయత్రి పంప్ హౌస్ వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు వస్తున్నారని సమాచారంతో సుమారు గంటసేపు ప్రజలను పోలీసులు ఆపేశారు దీంతో గంటల పైగా ప్రయాణికులను ఆపడంతో పోలీసులతో ప్రయాణికులు గొడవకు దిగారు.. మంత్రులు రాకముందు మమ్మల్ని ఎందుకు ఆపుతున్నారని అత్యవసర పనులు ఉన్నాయని చెప్పినా కూడా పోలీసులు మాత్రం అత్యుత్సాహం చూపించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



# కరీంనగర్ నగరంలో నాఖాబంది

## - 151 వాహనాలు సీజ్

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్**

శాంతిభద్రతల పర్యవేక్షణ, పరిరక్షణలో భాగంగా, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం రాత్రి పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. నగరంలోని 20 ప్రధాన కూడళ్ళ వద్ద దాదాపు 150 మంది పోలీసులతో నాఖాబంది నిర్వహించి, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో మొత్తం 151 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, "ప్రివెంటివ్ చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించాం. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని, నంబర్ ప్లేట్ లేని లేదా టాంపర్ చేసిన వాహనాలను, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేస్తున్నాం" అని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడినవి: 53,నంబర్ ప్లేట్ సరిగా లేని లేదా టాంపర్ చేసినవి: 80, సరైన ధ్రువపత్రాలు లేనివి: 11, నంబర్ ప్లేట్ లేనివి: 7 గా ఉన్నాయి. ఈ ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు తమ వాహనాలను సరైన ధ్రువపత్రాలతో, నిబంధనలకు అనుగుణంగా నడపాలని సూచించారు.

# ఆపదలో ఉన్న మహిళను కాపాడిన హెూంగార్డు

**సూర్య కరీంనగర్**




కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్యాయత్నం చేసిన మహిళను హెూంగార్డ్ రక్షించారు. గన్నేరువరం మండలం చిమలకుంటపల్లికి చెందిన మమ్ముత్ ఫౌజియా (25) కరీంనగర్‌లోని లోయర్ మానేరు డ్యామ్ వద్ద ఆత్మహత్య చేసుకోవడానికి రాగా, లేక్ ఔట్‌పోస్ట్‌లో విధుల్లో ఉన్న హెూంగార్డు ఎం.ఎ. హఫీజ్ బేగ్ అప్రమత్తమై ఆమెను సముదాయించి సురక్షితంగా ఔట్‌పోస్ట్‌కు తీసుకెళ్లారు. తదనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కౌన్సిలింగ్ ఇచ్చారు. హెూంగార్డు ధైర్యసాహసానికి ఉన్నతాధికారులు ప్రశంసలు తెలిపారు.

# చిట్యాలపెల్లిలో వృద్ధురాలి ఆత్మహత్య

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం చిట్యాలపల్లికి చెందిన రాపెల్లి అనసూయ(65) బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీస్ లు తెలిపారు. పోలీస్ లు తెలిపిన వివరాలు ప్రకారం అనసూయ గత నాలుగు సంవత్సరాలు గా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్థాపంతో జీవితం పై విరక్తి చెంది శనివారం రాత్రి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కొడుకు రాపెల్లి అనిల్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తేలిపారు.

# రాజన్న సేవలో మహారాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్

**సూర్య, వేములవాడ**



మహారాష్ట్ర రాష్ట్ర రవాణా కమిషనర్ వివేక్ భీమన్వార్ ఆదివారం తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వీరు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడెముక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది కమిషనర్ గారిని ఆత్మీయంగా స్వాగతించి ఆలయ విశేషాలు వివరించారు.

# నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

## - లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామంలో సోమవారం లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు లైన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సాన రామకృష్ణారెడ్డి, నల్లవల్లి శంకర్ లు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద ఉదయం 9 గంటలకు శిబిరాన్ని ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని, కంటి పరీక్షలు చేసుకునేవారు ఆధార్ కార్డుతో పాటు రేషన్ కార్డును తీసుకురావాలని కోరారు. పరీక్షల అనంతరం ఎవరైనా ఆపరేషన్ అవసరం ఉంటే వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి బస్సులో ఉచితంగా పంపించడం జరుగుతుంది. మరునాడు అదే బస్సులో గ్రామానికి తీసుకురావడం జరుగుతుంది. కావున రొంపి కుంట ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బీసీలకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## -రజక బిడ్డకు అవకాశం ఇచ్చిన ఘనత మంత్రి శ్రీధర్ బాబుదే -కమాన్ పూర్ ఎఎంసి చైర్మన్ వైనాల రాజు

**సూర్య, సెంటినరీ కాలనీ 05 :** కాంగ్రెస్ పార్టీ బీసీలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తుందని, బీసీ బిడ్డ అయిన నాకు అవకాశం ఇవ్వడం మంత్రి శ్రీధర్ బాబుకు పూర్తిస్థాయిలో రుణపడి ఉంటానని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ వైనాల రాజు అన్నారు. శనివారం రాత్రి కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభినందన సభ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద వైనాల రాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముందు మంత్రి శ్రీధర్ బాబు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని రైతాంగ సమస్యలు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో తీరుస్తానని వైనాల రాజు అన్నారు. కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య డైరెక్టర్లు గుమ్మడి వెంకన్న, రఫీక్, గట్టయ్య,ప్రవీణ్ కుమార్,పుల్లెల సతీష్, అరెల్లి. శ్రీనివాస్, ముసుగుల సురేందర్ రెడ్డి, జాగిరి సమ్మయ్య, సిద్ధ మురళీకృష్ణ బి.బుచ్చారావు,గుండా భాస్కర్, సురభి జగన్ మోహన్ రావు, ఇనగంటి భాస్కరరావు, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి లకు మంత్రి శ్రీధర్ బాబు శాలువా సత్కరించి మెమొంటోళ్లను అందించారు. చేశారు. వైనాల రాజు మాట్లాడుతూ... మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రైతాంగానికి సాగునీటి సమస్య లేకుండా చూస్తానని అన్నారు. రైతులకు అందుబాటులో ఎరువులు అందేలా చూస్తానని అన్నారు. అలాగే రైతుల వార్డులు సకాలంలో కొనుగోలు చేసేలా చేస్తానని అన్నారు. మార్కెట్ కమిటీకి కార్యాలయం తో పాటు వ్యవసాయ గిడ్డంగి ఏర్పాటు మంత్రి శ్రీధర్ బాబు సహకారం తీసుకుంటానని అన్నారు . ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు , కోలేటి మారుతి, పాల్గొన్నారు.



# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

## - కేంద్రం ప్రవేశపెట్టిన పథకాల కరపత్రం ఆవిష్కరణ

## - బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్

**సూర్య, గంభీరావుపేట**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆరోపించారు.మహా సంపార్క్ అభియాన్ లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల కరపత్రాలను స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందని, తెలంగాణలో 10ఏళ్ల బిఆర్ఎస్ అరాచక పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ పాలన ఉందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలతో ప్రజాపాలన అంటూ గద్దెనెక్కి 20 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు మరిచి గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేసి కమిషన్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఓటమి భయంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఓడించడమే బిజెపి నాయకుల ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విగ్నేష్ గౌడ్ నాయకులు గంట అశోక్ వాజీదు హుస్సేన్ నర్సింలు నాగరాజుగౌడ్ రాజు గౌడ్ రాజేందర్ రెడ్డి డా. సత్యనారాయణ దేవేందర్ యాదవ్ భాస్కర్ నాయక్ శ్రీనివాస్ చారి నర్సింలు బాలయ్య ప్రశాంత్ నరేష్ నవీన్ రాజిరెడ్డి శ్రీనివాస్ రమేష్ నారాగౌడ్ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# గోవాలో అఖిల భారత జాతీయ ఓబిసి 10వ మహాసభ

## - దేశవ్యాప్తంగా బిసి ఉద్యమాన్ని విస్తరద్దాం

## - కమాన్ పూర్ లో పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న బిసి నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహంముందు శనివారం ఈ నెల 7న గోవా రాష్ట్రం లో అఖిల భారత జాతీయ ఓబిసి 10వ మహాసభ " ఛలో గోవా " పోస్టర్ ను మంథని నియోజకవర్గ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిసి నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేసారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ, గత రెండున్నర దశాబ్దాలుగా బీసీలకు కోసం సర్వస్వం త్యాగం చేసి ఉద్యమం ఊపిరిగా బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ముందుకు తీసుకెళుతున్న మన బీసీల సారధి శీనన్న అని అన్నారు. ఈయన నాయకత్వంలో మనం పోరాడి అనేక విజయాలు సాధించారాని, బిసి రిజర్వేషన్ల ఆరాధ్యులు బీపీ మండల్ డే సందర్భంగా ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో... హలో బిసి.. ఛలో గోవా కు తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, తాటికొండ శంకర్, కొట్టె భూమయ్య, మచ్చగిరి రాము, గుర్రం లక్ష్మీమల్లు, బొమ్మగాని అనిల్, కమ్మగోని మల్లయ్య, పోల్దాసరి సాయికుమార్, మట్ట నర్సయ్య, కాస రవి, రాంచందర్, మానుక ఓదెలు, సుంచు శ్రీను, అనవేన అశోక్ లు పాల్గొన్నారు.



# మనువడి జ్ఞాపకార్థం పండ్ల పంపిణీ

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

మానసిక స్ఫూర్తి వికలాంగుల పునరావాసం వృత్తి విద్య శిక్షణ కేంద్రంలో ఆదివారం తన మనవడి జ్ఞాపకార్థం పండ్లు పంపిణీ చేశారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దంపేట్ గ్రామానికి చెందిన కొండిల్ల లక్ష్మయ్య-మల్లేశ్వరి దంపతుల కుమారుడైన ప్రశాంత్ అతని భార్య లాస్య ల కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా మానసిక వికలాంగుల శిబిరంలో పండ్లు పంపిణీ చేశారు. స్వర్గస్తులైన చిన్నారి ఆత్మ శాంతించాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యము కలిగి వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళ చల్లగా ఉండే విధంగా ఆ భగవంతుని ఆశీర్వాదం ఉండాలని మానసిక వికలాంగులు కోరారు.

# పేదల సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**సూర్య, మెట్‌పల్లి:-**

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఆదివారం లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కొరకు పనులు ప్రారంభించిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఇందిరమ్మ ఇల్లు నిర్మించే పతకం తీసుకురావడం ఎంతో సంతోషం గా ఉందని లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టణంలోని అరవ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనగా ఈ సందర్భంగా లబ్ధిదారులు వారిని సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం టి యు డబ్ల్యు జే (ఐజేయూ) మెట్‌పల్లి అధ్యక్షుడు భూరం సంజీవ్,జనరల్ సెక్రటరీ మహమ్మద్ అజీమ్,ఉపాధ్యక్షుడు జంగం విజయ్,గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ సమీ,జగిత్యాల ఈసీ మెంబర్ సాజిద్,మెట్‌పల్లి ఈసి మెంబర్లు ఏశవేని గణేష్,మహమ్మద్ అఫ్రోజ్, పోనగాని మహేందర్,ఎస్సీ రమణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజి రెడ్డి,డాక్టర్ బెజ్జరపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, 24వార్డు ఇంచార్జీ కంబ సురేష్, 6వార్డు ఇంచార్జీ బుర్ర మహేందర్, 7వార్డు ఇంచార్జీ దేవులపల్లి శంకర్,6,7 వార్డు యాదవ సంఘం అధ్యక్షుడు జెల్ల బాలరాజు, ఉపాధ్యక్షుడు రాగుల గోపాల్,మారం మల్లేష్ , గురుకుల పేరెంట్స్ కమిటీ మెంబర్ గోరు మంతుల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.




# గౌడ సంఘంకు కమ్యూనిటీ హాల్ మంజూరు చేయండి

## - మంత్రి శ్రీధర్ బాబుకు గౌడ కులస్తుల విన్నపం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంకు విచ్చేసిన రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబును కల్లుగీత పరిశ్రమ సహకార సంఘం గీత కార్మికులు మంగళవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. గీత కార్మికుల కులదైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద కమ్యూనిటీ హాల్, కాంపౌండ్ వాల్ మంజూరు చేయాలని కోరారు. పని అంచనా విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గీత కార్మికులకు ప్రభుత్వం నుండి, అదే విధంగా నా తరుపున కూడా సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా కోట రాజబాబుగౌడ్, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా అంతటి అన్నయ్య గౌడ్ కి అవకాశం కల్పించినట్లు మంత్రి చెప్పారు. గీత కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చినందుకు కల్వచర్ల గీత పరిశ్రమ సహకార సంఘం తరపున రామగిరి తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.





# స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా పద్మశాలి సంఘం ఎన్నికలు

## - అధ్యక్షులుగా భోగ రాజేశం ఎన్నిక

**సూర్య, రాయికల్**

స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు ఆదివారం పద్మశాలి సేవా సంఘం కళ్యాణ మండపంలో జరిగాయి.అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి, ఉపాధ్యక్ష బరిలో నిలిచిన అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు.గత పది రోజులుగా కుటుంబ సభ్యులతో కలిసి బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్ల ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.అభ్యర్థులు అధిక ఓట్లు సంపాదించాలని ఓటర్లను ప్రసన్నం చేసేందుకు ప్రచారం చేస్తూ ఎన్నికల రోజైన ఆదివారం వృద్ధులు, వికలాంగులను ఆటోలపై తరలించి ఓటు హక్కును వినియోగింప చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద బరిలో నిలిచిన అభ్యర్థులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు స్థానిక సంస్థల ఎన్నికలను తలపించాయి.పద్మశాలి సంఘం ఎన్నికల అధ్యక్ష బరిలో భోగ రాజేశం,గాజంగి అశోక్, ప్రధాన కార్యదర్శి బరిలో మామిడాల లక్ష్మీనారాయణ, కడకుంట్ల నరేష్,కోశాధికారిగా బ రిలో ఆడెపు నరసయ్య,కడకుంట్ల ప్రభాకర్,సామల్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, మామిడాల రాజేందర్,మిట్టపెల్లి జగదీశ్వర్,శ్రీపతి లక్ష్మీనారాయణ నిలిచారు.కాగా హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా భోగ రాజేశం,ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేష్,కోశాధికారిగా ఆడెపు నర్సయ్య,ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్ లు ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారులు గా దాసరి రామస్వామి,ఎలిగేటి రాజ్ కిషోర్, సింగని రామదాస్, గాజంగి రాజేశం, భూమేశ్వర్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పట్టు వదలని విక్రమార్కుడు రామగుండం ఎమ్మెల్యే

## - కితాబునిచ్చిన మంత్రులు

**సూర్య-గోదావరిఖని**

రామగుండం నియోజకవర్గ ప్రజలు ఏం అదృష్టం చేసుకున్నారో తెలియదు కానీ ఈ ప్రాంత అభివృద్ధిపై ఒక విజన్‌తో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తున్నారని, ఇందుకు నిదర్శనం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధేనని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కితాబు నిచ్చారు. ఈ మేరకు ఆదివారం అంతర్గాం మండలం మూర్ మూర్ వద్ద రూ.75.742 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకాన్ని మంత్రులు ప్రారంభోత్సవం చేసిన అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజ్ ఠాకూర్ నిరంతర కృషి ఫలితంగానే రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించుకోవడం జరుగుతుందని, ఒకటి అయిపోయిన తర్వాత




మరొకటి ఇలా ఒక్కొక్కటిగా తమను ఇబ్బంది పెట్టే విధంగా రాజ్ ఠాకూర్ అభివృద్ధి విషయంలో తమను వేధిస్తున్నాడంటూ చమత్కరించారు. తాను ఒకటి అనుకున్నాడంటే అది సాధించేంతవరకు వదిలిపెట్టడని, అవసరమైతే తమను బెదిరించైనా ప్రజల కోసం పనులు చేపిస్తున్నాడని మంత్రి నాగేశ్వరరావు అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రామగుండంలో ఏర్పాటు చేయబోయే పవర్ ప్లాంట్ విషయంలో నిత్యం డిప్యూటీ సీఎం తో పాటు తనను రాజ్ ఠాకూర్ సతాయిస్తున్నాడని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా త్వరలోనే పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టేందుకు ఒప్పించిన ఘనుడు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం పూర్తి కావడానికి నిత్యం తను వేధించాడని, తనకు తన వద్దకు వచ్చిన ప్రతి సమయంలో సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. ముఖ్యంగా 10 ఏళ్ల క్రితం తమ ప్రభుత్వం మహిళలను లక్షాధికారులను చేయాలనే నాటి సంకల్పానికి నేడు కోటీశ్వరులను చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళ్లడం జరుగుతుందని, రామగుండం మహిళలను కూడా కోటీశ్వరులను చేసేందుకు రాజ్ ఠాకూర్ కృషి చేస్తున్నాడని చెప్పుకొచ్చారు. మొత్తానికి రాజ్ ఠాకూర్ పట్టు వదలని విక్రమార్కుడు అనే పేరును సొంతం చేసుకున్నారనే చెప్పుకోవచ్చు.

# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో అవకతవకలు

## - కాంగ్రెస్ తీరుపై బిఆర్ఎస్ నాయకుల ఫైర్ -కితాబునిచ్చిన మంత్రులు

**సూర్య, వేములవాడ**

వేములవాడలో బిఆర్ఎస్ నాయకులు ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో సగానికి పైగా కాంగ్రెస్ నాయకుల బంధువులు, మధ్య తుదారులకే ఇండ్లు కేటాయించారని విమర్శించారు. పారదర్శకంగా లేని ఇండ్ల పంపిణీలో కచ్చితంగా న్యాయపరమైన పోరాటం చేస్తామన్నారు. నిర్మాణం సగంలోనే ఉండగా కేవలం రానున్న మున్సిపల్ ఓట్ల కోసం మాత్రమే పంపిణీ చేయడం సరికాదన్నారు.నిరుపేద ప్రజల పట్ల ప్రేమ అభిమానం ఉంటే నిర్మాణాలు పూర్తి చేసి ఇచ్చి ఉంటే మేము పూర్తిస్థాయిలో సాగతించే వాళ్ళ అని, ఇండ్ల పంపిణీలో పూర్తిగా అవకతవక



జరిగాయని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పంపిణీ జరగలేదన్నారు. అన్ని సామాజిక వర్గాలకు రిజర్వేషన్ల ఆధారంగా పంచల్సి ఉండేదని, అధికారులు కూడా ఇందులో తప్పులు చేశారని, తప్పనిసరిగా దీనిపై సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. నిరుపేదల పక్షాన కచ్చితంగా నిలదీస్తామనీ, రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలనలో భాగంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా వేములవాడ పురపాలక సంఘం పరిధిలో 28-12-2023 నుండి 6-01-2024 వరకు దరఖాస్తులను స్వీకరించామన్నారు. వచ్చిన దరఖాస్తులను 21- 01-2025 నుండి నాలుగు రోజులపాటు వార్డుల వారిగా సభలను ఏర్పాటు చేసి లబ్ధిదారులను గుర్తించిన విషయం మరిచారా అని నిలదీశారు. ఈ సమావేశంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, జోగిని శంకర్, ముద్రకోల వెంకటేశం, నాయ కులు వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం, కృపా ల్, వెంకట్ రెడ్డి, పోతు అనిల్ కుమార్, పర్వేజ్, రాకేష్, సాయి, రఫీక్, దిలీప్ తదితరులు ఉన్నారు.

### వార్డ్ మెంబర్ కూడా కానీ కృష్ణారావు

# ఎమ్మెల్యేకు సవాళ్లు విసరడం ఎంతవరకు సమంజసం

## - సవాళ్లతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు బీఆర్ఎస్ నాయకులు

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని అయిలాపూర్ రైతువేదికలో ప్రెస్ మీట్ నిర్వహించిన మండల బీఆర్ఎస్ నాయకులు మధ్యలోనే ప్రెస్ మీట్ ని అడ్డుకున్న పోలీసులు, ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మాట్లాడుతూ ఇరవై ఏండ్ల నుండి రాజకీయం చేస్తూ కనీసం వార్డ్ మెంబర్‌గా, కౌన్సిలర్‌గా, ఎంపిటిసిగా గెలవని చిన్న నాయకుడు జువ్వాడి కృష్ణారావు రాష్ట్రంలోనే ముఖ్యమైన నూటా యాభై మంది ప్రజాప్రతినిధుల్లో ఒకరైన ఎమ్మెల్యే సవాల్ కి పిలవడం సిగ్గుచేటని అన్నారు.మండల నాయకులమైన మేము మీ రేవంత్ రెడ్డి ని సవాల్ కి పిలిస్తే ఎలా ఉంటదో కృష్ణరావు కూడా ఎమ్మెల్యే సంజయ్ ని సవాల్ కి పిలవడం అదేవిధంగా ఉందని ఎద్దేవా చేసారు.సవాళ్లు బంద్ చేసి కోరుట్ల ప్రజలు అయిదు సార్లు ఎందుకు ఒడగొట్టిర్రో ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో యూరియా కొరత ఉందన్న విషయం వాస్తవమని, అధికారంలో ఉండి రైతులకు మేలు చేయాలి తప్ప, ప్రతిపక్ష నాయకులని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడం తగదని అన్నారు.మీరు ఎంత రెచ్చగొట్టిన మేము ప్రజలపక్షాన ఉంటం తప్ప నీ లాంటి చిన్న స్థాయి నాయకుల మాటలు పట్టించుకోమని అన్నారు.ధర్మపురి వాసి అయిన జువ్వాడి కృష్ణరావుకు అయిదు సార్లు ఓడగొట్టిన కోరుట్ల నియోజకవర్గ ప్రజలంటే ఈర్ష అని, అందుకే ప్రశాంతంగా ఉన్న కోరుట్లలో అలజడి సృష్టించాలని కుట్ర చేస్తున్నారని అన్నారు.మీరు ఎన్ని కుట్రలు చేసిన మా కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరం కలిసి ఉంటామని తెలిపారు. అంతలోనే ప్రెస్ మీట్ ని పోలీసులు అడ్డుకున్నారు.ప్రెస్ మీట్ పెడితేనే భయపడే కృష్ణారావుకు సవాళ్లు ఎందుకని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**- ముఖ్య అతిథిగా హాజరైన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం పట్టణ కేంద్రంలోని పటేల్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రత్యేక యాత్రా ప్యాకేజీ బస్సుతో రాజన్నను దర్శించుకున్న భక్తులు

**సూర్య, వేములవాడ**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా ఏర్పాటు చేయబడిన ప్రత్యేక యాత్రా ప్యాకేజీ బస్సు శ్రావణమాసం పురస్కరించుకొని దక్షిణ కాశీ అయిన వేములవాడ పుణ్యక్షేత్రానికి రావడం జరిగింది. ఈ యాత్ర ప్యాకేజీ ద్వారా హైదరాబాద్ బస్ డిపో మరియు మియాపూర్ డిపో ల నుంచి ఈ బస్సులు నిత్యయాత్రలుగా పుణ్యక్షేత్రాలైన కొమురవెల్లి, వేములవాడ, కొండగట్టు, ధర్మపురి ఆలయాలకు బయలుదేరుతాయని, ప్రతి రోజు ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి పుణ్యక్షేత్రాల దర్శనం అనంతరం అదే రోజు సాయంత్రానికి తిరిగి నగరానికి చేరుకుంటాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పుణ్య క్షేత్రాలకు భక్తుల రద్దీ పెరుగుతున్న తరుణంలో సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇది ఒక గొప్ప అవకాశం అని తెలుపుతూ భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోనగలరని, ఆర్టీసీ వారు ఇలాంటి ఏర్పాట్లు చేయడం అత్యంత సంతోషదాయకం అని, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రాధా భాయి పేర్కొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**- కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి**

**సూర్య కోనరావుపేట**



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవనీ కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. రోడ్డుపై వచ్చిపోయే వాహనాల డ్రైవర్లకు బ్రీత్ ఎనలైజర్‌తో పాటు, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం,వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడం, పెండింగ్ చలానాలు, తదితరాలను తనిఖీలు నిర్వహించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేస్తామని,తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు,ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లితండ్రులు బాధ్యత వహించాలని హెచ్చరించారు. వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# సీఎస్ఐ వెస్లీ చర్చిలో వన మహోత్సవం

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల పట్టణంలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో ఆదివారం నాడు చర్చి కాంపౌండ్‌లో, ఆలయ ప్రాంగణం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. జగిత్యాల పాస్టేట్ చైర్మన్, ఆలయ గురువు జీవరత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో చర్చి కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఒలివ మొక్కను నాటారు.ఈ సందర్భంగా జీవరత్నం పరిశుద్ధ బైబిల్ గ్రంథంలో విశిష్టత కలిగిన ఒలివ మొక్క ప్రత్యేకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి

**సూర్య ఎండపల్లి /వెల్గటూర్**

వెల్గటూర్ మండలంలోని కోటి లింగేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం సంద ర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం కోటి లింగేశ్వర స్వామి నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లక్ష్మణ్ కుమార్ పాల్గొని,ఆలయ కమిటీ చైర్మన్ పుదురి రమేష్,పాలకవర్గానికి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ ఆలయ అభివృద్ధికి కమిటీ సంపూర్ణ నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.